APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక
neelagirivartha@gmail.com

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | శుక్రవారం | 31-01-2025 | సంపుటి : 15 | సంచిక : 197 | పేజీలు : 12 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేషి



గాంధీని మళ్ళీ హత్య చేయవద్దు 2



మహాత్ముడికి గవర్నర్ జిష్ణుదేవ్, సీఎం రేవంత్ నివాళి 2

# ప్రజలు ఎవరి వైపు?

- కాంగ్రెస్ సర్వేలో తేలిందేమిటి?
- కాంగ్రెస్ పార్టీ అధికారిక ఖాతా వేదికగా నిర్వహించిన సర్వే?
- రాష్ట్రంలో ప్రజలు ఎలాంటి పాలన కోరుకుంటున్నారు?
- ఓ సోషల్ మీడియా సర్వేతో రాష్ట్ర రాజకీయాల్లో కలకలం?
- ఈ ఫలితాలు కాంగ్రెస్ పాలన కన్నా కేసీఆర్ పాలన పట్ల మద్దతు?
- బీఆర్ఎస్ బాగోతం తెల్సిపోయింది సీక్రెట్ చెప్పిన కాంగ్రెస్ నేత!
- బీఆర్ఎస్ సోషల్ మీడియా అమెరికా నుండి నడుస్తోంది
- కేసీఆర్ ఫామ్ హౌజ్ పాలన ఎవరూ కోరుకోరు



**బ్యూరో ఛీఫ్ - నీలగిరివార్త :** తెలంగాణ రాష్ట్రప్రజలు ఏ పాలనను కోరుకుంటున్నారోనని కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన ఓ సోషల్ మీడియా సర్వే ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో కలకలం రేపింది. సర్వేపై ఇప్పుడు తీవ్ర చర్చలు సాగుతున్నాయి. సోషల్ మీడియా లో పోస్టులపైపోస్టులు వెలుస్తున్న నేపథ్యం. మరి కాంగ్రెస్ పార్టీ తన అధికారిక ట్విట్టర్ (ఎక్స్) ఖాతాలో పెట్టిన ఆ సర్వే వివరాలు అందరూ నివ్వెరపోయే పరిస్థితి ఏర్పడి చర్చనీయాశంగా మారింది

తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు ఎలాంటి పాలన కోరుకుంటున్నారు? అని కాంగ్రెస్ పార్టీ అధికారిక ట్విట్టర్ (ఎక్స్) ఖాతాలో పోల్ పెట్టింది. ఈ పోల్‌కు రెండు సమాధానాలు ఇచ్చింది. అందులో మొదటిది కేసీఆర్ ప్రభుత్వాన్ని ఉద్దేశించి ఫామ్‌హౌజ్ పాలన అని, రేవంత్‌రెడ్డి పాలనను ఉద్దేశించి ప్రజల వద్దకు పాలన అంటూ రెండు ఆప్షన్లు ఇచ్చింది. ఈ సర్వేలో పాల్గొన్న వారు ఇచ్చిన ఫలితాలు చూస్తే కాంగ్రెస్ కు శరాఘాతమేనని చెప్పుకోవచ్చు. కాంగ్రెస్ పార్టీ అధికారిక ఖాతా వేదికగా నిర్వహించిన ఈ సర్వే ప్రకారం తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పాలనకు మద్దతు ఇవ్వడం లేదని తేటతెల్లమైంది. ఈ పోల్‌లో గంట క్రితం వరకు 71,815 మంది ఓటేయగా, అందులో అత్యధికులు కేసీఆర్ పాలనకే మొగ్గు చూపుతూ ఓటేశారని తేలింది. మిగతా వారు కాంగ్రెస్ పాలనను కోరుకుంటున్నట్టు తేలింది. ఈ ఫలితాలు కాంగ్రెస్ పాలన కన్నా కేసీఆర్ పాలనను ఎక్కువగా కోరుకుంటున్నారని సూచిస్తున్నది.

**బీఆర్ఎస్ బాగోతం తెల్సిపోయింది: సీక్రెట్ చెప్పిన కాంగ్రెస్ నేత!**

టీపీసీసీ పోల్ రిజల్ట్స్ బీఆర్ఎస్ సోషల్ మీడియా పబ్లిసిటీ చేయడం సంతోషంగా ఉందని తెలంగాణ కాంగ్రెస్ సోషల్ మీడియాకన్వీనర్


మిగతా 2వ పేజీలో...

# రేవంత్ రెడ్డికి వాస్తు భయం?

- కేసీఆర్‌కు వాస్తు దోషాలు నివృత్తికి రెమిడీలు నమ్మకం
- సెక్రెటరియేట్ కూల్చివేసి వైట్‌హౌస్ వంటి సరికొత్త నిర్మాణం
- కేసీఆర్ అడుగుపెట్టిన ఆరు నెలలకే ఎన్నికల్లో అపజయం
- రేవంత్ కూడా సచివాలయంలో ప్రధాన ద్వారానికి మార్పులు
- ఇంకా ఆయనలో పోని భయం, కమాండ్ సెంటర్‌లోనే సమావేశాలు



**చెన్నూరి అన్వేషి, బ్యూరోఛీఫ్ - నీలగిరివార్త :** మాజీ సీఎం కేసీఆర్‌కి జాతకాలు, వాస్తు దోషాలు నివృత్తికి రెమిడీలు నమ్మకాలు చాలా ఎక్కువ కనుక వాస్తుదోషం ఉన్న పాత సెక్రెటరియేట్ కూల్పించేసి సుమారు రూ.1200 కోట్లతో వైట్ హౌస్ వంటి కొత్త సెక్రెటరియేట్ నిర్మించుకున్నారు. కానీ దానిలో అడుగుపెట్టిన ఆరు నెలలకే ఎన్నికల్లో ఓటమిపాలై ఓడిపోయి ముఖ్యమంత్రి పదవి, అధికారం కోల్పో-యారు.ఆ తర్వాత జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ఒక్క సీటు కూడా రాలేదు. పదేళ్ళు తిరుగులేకుండా రాష్ట్రాన్ని పాలించిన కేసీఆర్‌కి పార్టీ ప్రధాన కార్యాలయం తెలంగాణ భవన్‌లో వాస్తు దోషం ఉందని ఎవరో చెప్పడంతో ప్రవేశ ద్వారాలలో మార్పులు చేర్పులు చేయించారు. కానీ ఆ తర్వాత మళ్ళీ ఆయన తెలంగాణ భవన్‌లో అడుగు పెట్టలేదు.గత ఏడాదిగా ఫామ్‌హౌస్ లోనే ఉంటున్న కేసీఆర్ దోష నివారణకు అక్కడే యజ్ఞయాగాలు కూడా చేశారు. కానీ ఆయన గ్రహస్థితి ఇంకా మారకపోగా కొడుకు



మిగతా 2వ పేజీలో...



## సెక్రటేరియట్‌లో నకిలీ ఉద్యోగి హల్‌చల్!

- ఆట కట్టించిన సెక్రటేరియట్ భద్రతా విభాగం ఎస్పీఎఫ్ పోలీసులు
- ఏ1గా భాస్కర్ రావు, ఏ2 గా డ్రైవర్ రవిపై ఎఫ్ఐఆర్ నమోదు

**బ్యూరోఛీఫ్ - నీలగిరివార్త :** తెలంగాణ సెక్రటేరియట్ లో నకిలీ ఉద్యోగి ఉదంతం వెలుగుచూసింది. ఖమ్మంకు చెందిన భాస్కర్ రావు రెవెన్యూ శాఖలో ఉద్యోగిగా ఫేక్ ఐడీ కార్డుతో చలామణి అవుతున్న వైనాన్ని సెక్రటేరియట్ భద్రతా విభాగం ఎస్పీఎఫ్ పోలీసులు గుర్తించి అతని ఆట కట్టించారు.నకిలీ ఉద్యోగి కదలికలు అనుమానంగా ఉండ దంతో సెక్రటేరియట్ సీఎస్ఓ దేవిదాస్ ఆదేశాల మేరకు ఎస్పీఎఫ్ ఇంటెలిజెన్స్ నిఘా పెట్టింది. పూర్తి ఆధారాలు సేకరించాక ఎస్పీఎఫ్ ఇంటెలిజెన్స్ ఏఎస్ఐ యూసుఫ్, హెడ్ కానిస్టేబుల్ ఆంజనేయులు నకిలీ ఉద్యోగి భాస్కర్ రావును చాకచక్యంగా

మిగతా 2వ పేజీలో...



## తెలంగాణ ప్రజలకు బిగ్‌షాక్

- కొత్తగా ప్రారంభించిన 4 స్కీమ్‌లకు బ్రేక్
- తెలంగాణలో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలు.
- ఎన్నికలకోడ్ గురించితెలిసే పథకాలు ప్రారంభించారా? అనే విమర్శలు?
- అసలిచ్చిందే! అరకొర లబ్ధిదారులకు ఇంతలోనే బ్రేకా? ప్రజల ఆందోళన?

**బ్యూరో ఛీఫ్ నీలగిరివార్త :** తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయనున్న 4 స్కీమ్‌లకు బ్రేక్ పడటం

మిగతా 2వ పేజీలో...

# 2న సమగ్ర సర్వే నివేదిక

- మంత్రివర్గ ఉప సంఘానికి అందజేస్తామన్న అధికారులు
- ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించిన సీఎం రేవంత్
- బీసీ డెడికేటెడ్ కమిషన్‌కు ఈ గణాంకాలు ఎంతో ఉపకరిస్తాయి
- ఈ విషయంలో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శమని వ్యాఖ్య
- అధికారులు,ఉద్యోగులు, సిబ్బందికి అభినందన



**బ్యూరో ఛీఫ్ - నీలగిరివార్త :** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నివేదికను అధికారులు వచ్చేనెల 2న మంత్రివర్గ ఉప సంఘానికి సమర్పించనున్నారు దానికన్నా రెండు రోజులు ముందే నివేదిక ముసాయిదాను సిద్ధం చేసి అందించనున్నారు. ఈ మేరకు జరిగిన ఉన్నత-స్థాయి సమీక్షలో వెల్లడించారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సమీక్షించారు. ఈ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు దామోదర రాజనర్సింహ, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, సీతక్క, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ప్రభుత్వ సలహాదారు కే.కేశవరావు, మాజీ మంత్రి జానారెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. సమగ్ర కుటుంబ సర్వేను విజయవంతంగా నిర్వహించిన అధికారులు, ఉద్యోగులను ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి అభినందించారు. ఈ సర్వే రాష్ట్రంలో సామాజిక సాధికారత-తోపాటు భవిష్యత్తులో బీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనారిటీ, బలహీన వర్గాల అభ్యున్నతికి ఉపయోగ పడుతుందని పేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం ఈ కుల సర్వే చేపట్టి చిత్తశుద్ధిని చాటుకుందని చెప్పారు.

**బీసీ డెడికేటెడ్ కమిషన్‌కు ఉపకరిస్తాయి**

రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన బీసీ డెడికేటెడ్ కమిషన్‌కు ఈ గణాంకాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం

మిగతా 2వ పేజీలో...

# నేటి నుంచి పార్లమెంట్

- కొనసాగనున్న బడ్జెట్ సమావేశాలు
- ఉభయసభలను ఉద్దేశించి రాష్ట్రపతి ముర్ము ప్రసంగం
- సమావేశాలపై ప్రభుత్వం అఖిలపక్ష భేటీ నిర్వహణ
- విపక్షాలకు వక్ఫ్ తదితర బిల్లుల జాబితా అందచేత



**న్యూఢిల్లీ- నీలగిరివార్త :** పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు శుక్రవారం నుంచి ప్రారంభం కానున్నాయి. తొలిరోజు ఉభయసభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగిస్తారు. తరవాత సభలు వాయిదా పడతాయి. ఫిబ్రవరి1న నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రవేశ పెడతారు. ఈ నేపథ్యంలోనే గురువారం అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ నేతృత్వంలో జరిగిన ఈ భేటీలో కేంద్రమంత్రులు, పలు పార్టీల ఎంపీలు హాజరయ్యారు. ఈసందర్భంగా పార్లమెంట్‌లో ప్రవేశపెట్టే బిల్లుల జాబితాను కేంద్రం అఖిలపక్షానికి అందించింది. ఇందులో వక్ఫ్ సవరణ బిల్లు కూడా ఉంది. బడ్జెట్ సమావేశాల్లోనే వక్ఫ్ సవరణ బిల్లును పార్లమెంట్‌కు తీసుకురానున్నట్లు కేంద్రం తెలిపింది. దీంతోపాటు మొత్తం 16 బిల్లులను సభల్లో ప్రవేశపెట్టనున్నట్లు వెల్లడించింది. ఆ జాబితాను అఖిలపక్షం ముందు ఉంచింది. వక్ఫ్ చట్ట సవరణపై గతంలో కేంద్రం జేపీసీని ఏర్పాటుచేసిన సంగతి తెలిసిందే. వక్ఫ్ చట్టంలో మా-ర్పుల పరిశీలన కోసం ఏర్పాటుచేసిన పార్లమెంటరీ సంయుక్త కమిటీ ఇటీవల సవరణ బిల్లును ఆమోదించిన సంగతి తెలిసిందే. విపక్ష ఎంపీలు సహా ఇతరులు మొత్తంగా 44 మార్పులు సూచించగా.. 14 సవరణలను కమిటీ ఆమోదించింది. దానికి సంబంధించిన తుది నివేదికను సిద్ధం చేసి.. తాజాగా లోక్‌సభ స్పీకర్‌కు అందించింది. వక్ఫ్ ఆస్తుల నిర్వహణలో పారదర్శకత, జవాబుదారీతనాన్ని తీసుకురావడమే ఈ బిల్లు ముఖ్య ఉద్దేశమని కేంద్రం చెబుతోంది. అయితే, ఈ సవరణలపై విపక్షాలు అసమ్మతి తెలిపాయి. ముస్లింలకు రాజ్యాంగపరంగా ఉన్న హక్కులపై దాడికే ఈ బిల్లును తెచ్చారని, వక్ఫ్‌బోర్డుల పనితీరులో జోక్యం చేసుకోవడమే ప్రభుత్వం అసలు ఉద్దేశమని విపక్ష

మిగతా 2వ పేజీలో...

# 15 ప్రాజెక్టులకు రూ. 44,776 కోట్ల పెట్టుబడులు

- 9,580 ఉద్యోగాల కల్పనకు అవకాశం
- పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు సమావేశంలో సిఎం చంద్రబాబు



**అమరావతి- నీలగిరివార్త :** రాష్ట్రంలో 15 ప్రాజెక్టులకు సంబంధించి రూ. 44,776 కోట్ల పెట్టుబడులకు ప్రభుత్వం ఆమోదం తెలిపారు. ఈ పెట్టుబడుల ద్వారా 19,580 ఉద్యోగాల కల్పనకు అవకాశం ఉంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు మూడవ సమావేశం ముగిసింది. మూడు నెలల్లో అర్సెల్లార్ మిట్టల్ స్టీల్, బీపీసీఎల్ వంటి భారీ ప్రాజెక్టులకు శంకుస్థాపన జరుగనుంది. అల్లూరి జిల్లాలో 2300 మెగావాట్ల ప్రాజెక్టు ఏర్పాటు చేయనున్న నవయుగ ఇంజనీరింగ్ లిమిటెడ్ రూ.14,328 కోట్లతో విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టు ఏర్పాటుకు ఎస్ఐపీబీ ఆమోదం తెలిపింది. అన్నమయ్య జిల్లాలో పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టును ఏర్పాటు చేయనున్న మేఘా ఇంజనీరింగ్ రూ.10,300 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు మెఘా సంస్థ ప్రతిపాదన సమర్పించింది. అలాగే అనంతపురం, సత్యసాయి జిల్లాల్లో 118 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టు ఏర్పాటుకు యాస్పరీ లిమిటెడ్‌కు ఆమోదం ముద్ర పడింది. రూ.972 కోట్లతో అనంతపురంలో అనంతపూర్ రెన్యూవబుల్ ప్రైవేట్ లిమిటెడ్‌కు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. వీటితో పాటు రూ.1163 కోట్ల పెట్టుబడితో సత్యసాయి జిల్లాలో కడప రెన్యూవబుల్ లిమిటెడ్ ప్రాజెక్టుకు సమావేశంలో ఆమోదం లభించింది. 201 మెగావాట్ల పవన విద్యుత్ ప్రాజెక్టు ఏర్పాటుకు ఎకోరిన్ సంస్థ ప్రతిపాదనను ఎస్ఐపీబీ ఆమోదించింది. కర్నూలు జిల్లాలో రూ.4435 కోట్లతో ఆయానా రెన్యుబుల్ పవర్ లిమిటెడ్‌కు ఆమోదం లభించింది. యాంపిన్ సంస్థ రూ.3142 కోట్లతో ఏర్పాటు చేయనున్న 350 మెగావాట్ల పవన సౌర విద్యుత్ ఎ÷-లాంట్‌కు ఓకే చెప్పా-రు. రూ.3456 కోట్లతో 600 మెగావాట్ల సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు ఎస్ఏఈఎల్ ప్రతిపాదనకు ఆమోద ముద్ర పడింది. రూ.2 వేల కోట్లతో అనంతపురంలో 400 మెగావాట్ల సౌర విద్యుత్ కేంద్రం ఏర్పాటుకు టాటాపవర్‌కు పచ్చజెండా ఊపారు. కాకినాడలో ఫెర్టిలైజర్ ఎ÷-లాంట్ విస్తరణకు కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్‌కు అనుమతి లభించింది. రూ.1535 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ఎస్ఐపీబీ ఆమోదించింది. అసోసియేషన్ ఆఫ్ లేడీ ఎంటర్‌ప్రెన్యూర్స్ ఆఫ్ ఇండియా అలెప్‌కు రూ.305 కోట్లతో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమకు

మిగతా 2వ పేజీలో...

# కాంగ్రెస్ పాలనలో తెలంగాణ వందేళ్ళు వెనక్కి

**మీడియా సమావేశంలో ఎమ్మెల్సీ కవిత ఆరోపణలు**



**నిజామాబాద్- నీలగిరివార్త :** కాంగ్రెస్ పాలనతో తెలంగాణ వందేళ్ళు వెనక్కి వెళ్లే దుస్థితి ఏర్పడిందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు. రేవంత్ పాలనతో రాష్ట్రంలో భయంకర రోజులు వచ్చాయన్నారు. నిజామాబాద్ జిల్లాలో ఎమ్మెల్సీ కవిత మీడియాతో మాట్లాడారు. అర్థిక పరిస్థితి తెలిసీ తెలియక హామీలిచ్చామని స్వయంగా అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. 130 ఏళ్ల చరిత్ర ఉన్నదని చెప్పుకునే కాంగ్రెస్ పార్టీ ప్రజలను నిలువునా మోసం చేస్తుంది. చేతిలో ఎర్రబుక్కు పట్టికొని దేశమంతా తిరిగే రాహుల్ గాంధీ తెలంగాణ పరిస్థితులపై ఎందుకు మాట్లాడడం లేదు..? అన్ని రంగాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైంది అని కవిత మండిపడ్డారు. అబద్దాలతో సీఎం రేవంత్ రెడ్డి కాలం వెళ్లదీస్తున్నారు. అబద్ధం అద్దం ముందు నిలబడితే రేవంత్ రెడ్డి బొమ్మ కనబడుతుంది. గ్రామ సభల్లో ప్రజలు ప్రభుత్వంపై తిరుగుబాటు చేశారు. రైతు భరోసా, రేషన్ కార్డులు ఎవరికి ఇస్తున్నారో అర్థం

మిగతా 2వ పేజీలో...



## గాంధీని మళ్ళీ హత్య చేయవద్దు : బిఆర్ఎస్ పార్టీ

- నేటి గాంధీలకు మేలుకొలుపు కలగాలి : జంగిల్ రవీందర్
- హామీలు అమల్లో కాంగ్రెస్ విఫలం : మేడిపల్లి సంపత్

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**
మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణ బీ.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు జంగిల్ రవీందర్, టి.బి.జి.కె.ఎస్ ఉపాధ్యక్షుడు మేడిపల్లి సంపత్ ల ఆధ్వర్యంలో గురువారం బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పట్టణంలోని శివాలయం సమీపంలో ఉన్న గాంధీ విగ్రహానికి వినతిపత్రం సమర్పించి అహింస మార్గంలోని దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని అన్నారు. ఈ సందర్భంగా జంగిల్ రవేందర్, మేడిపల్లి సంపత్ లు మాట్లాడుతూ స్వదేశీ, సహాయ నిరాకరణ, సమాజ దురాచార నిర్మూలాన వంటి కార్యక్రమాలతో దేశ ప్రజలను మేల్కొలిపి సత్యం, శాంతి, అహింస మార్గాన్ని బాపూజీ చూపించారని అన్నారు. గాంధీ హత్య అనంతరం గాంధీ పేరిట తెల్ల టోపీలు, ఖద్దరు దుస్తులు ధరించి వచ్చిన ఆధునిక గాంధీలు బాపూజీ సంకల్పానికి సంకెళ్ళు వేసి ప్రజాస్వామ్యాన్ని హత్య చేస్తున్నారని అన్నారు. రైతులు, కార్మికుల క్షేమం కోసం బాపూజీ కలలు కన్నారని రైతుల కోసం సహాయ సహకారాలు అందించాలని ఆర్యవైశ్యులు, వివిధ వ్యాపారులను గాంధీ కోరారని గుర్తుచేశారు. గాంధీ మార్గంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులకు ఎంతో మేలు చేసారని అన్నారు. మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజల యోగక్షేమాలు మార్చి ఆంగ్లేయుల పాలనను అమలు చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి నాలుగు వందల రోజులు గడుస్తున్నా ఇప్పటివరకు ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని మరోవైపు నిరుద్యోగులు, వితంతువులు, వృద్ధులు, ఆటో డ్రైవర్లు, రోజు వారీ కూలీలు, నిరుపేదలకు అన్యాయం జరుగుతుందని ఇది ముమ్మాటికీ గాంధీని మళ్ళీ హత్య చేయడం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మందమర్రి పట్టణ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ ఒరుగొండ రాజశేఖర్, కనకయ్య, కొంగల తిరుపతి రెడ్డి, అబ్బాస్, బర్ల సదానందం, మద్ది శంకర్, బట్టు రాజ్ కుమార్, సురేందర్, వెంకటేశ్వర్లు, ముస్తఫా, సాగర్ తదితరులు పాల్గొన్నారు.



## మహనీయుల త్యాగాలు మరువలేనివి : సీఎండీ ఎన్.బలరామ్

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**
దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను తృణ ప్రాయంగా అర్పించిన ఆదర్శమూర్తుల త్యాగాలను నిరంతరం స్మరించుకోవాలని, వారు కలలు గన్న అభివృద్ధి చెందిన భారత దేశం లక్ష్యాల సాధనకు పునరంకితం కావాలని సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ అన్నారు. అమర వీరుల సంస్మరణ దినోత్సవం పురస్కరించుకుని గురువారం హైదరాబాద్ లోని సింగరేణి భవన్ లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఎందరో స్వాతంత్ర్య సమర యోధులు విభిన్న పంథాలో పోరాటాలను కొనసాగించి దేశానికి స్వేచ్ఛను ప్రసాదించేందుకు కృషి చేశారన్నారు. జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతిని అమరవీరుల దినోత్సవంగా జరుపుకుంటున్నామని, మనం నేడు స్వేచ్ఛగా జీవించడం కోసం తమ జీవితాలను త్యాగం చేసిన యోధులందరినీ స్మరించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ పర్సనల్ పి అండ్ పి. జి.వెంకటేశ్వర రెడ్డి, జీఎం కో ఆర్డినేషన్ ఎస్డి.ఎం.సుభానీ, తెలంగాణ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి ఛైర్మన్ జనక్ ప్రసాద్, జీఎం లలిత్ కుమార్, సింగరేణి అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## నేటి నుంచి పార్లమెంట్

మొదటిపేజీ తరువాయి..
సభ్యులు ఆరోపించాయి. కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి బీజేపీ నుంచి జేపీ నడ్డా, కిరణ్ రిజిజు, అర్జున్ రామ్ మేఘ్వాల్ తదితరులు హాజరయ్యారు. కాంగ్రెస్ నుంచి ఎంపీ జైరామ్ రమేశ్, గౌరవ్ గగోయ్ సహా ప్రతిపక్ష ఇండియా కూటమిలోని పార్టీలకు చెందిన పలువురు ఎంపీలు హాజరయ్యారు. సభ సజావుగా సాగడంతో పాటు ముఖ్యమైన అంశాలపై భేటీలో చర్చించారు. పార్లమెంట్ సమావేశాలు రెండు విడుతల్లో జరుగనున్న విషయం తెలిసిందే. తొలి విడత సమావేశాలు 31 నుంచి మొదలై.. ఫిబ్రవరి 13 వరకు కొనసాగుతాయి. ఇక రెండో విడుత సమావేశాలు మార్చి 10న మొదలై.. ఏప్రిల్ 4 వరకు కొనసాగుతాయి. తొలిరోజు శుక్రవారం పార్లమెంట్ ఉభయసభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగిస్తారు. రాష్ట్రపతి ప్రసంగం అయిన అరగంట తర్వాత.. రాజ్యసభ కార్యకలాపాలు మొదలవుతాయి.

## తెలంగాణ ప్రజలకు బిగ్‌షాక్

మొదటిపేజీ తరువాయి..
ఖాయంగా కనిపిస్తోంది. తెలంగాణలో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులోకి రానున్న నేపథ్యం. దీంతో రేవంత్ సర్కార్ కొత్తగా ప్రారంభించిన 4 స్కీమ్‌లకు బ్రేక్ పడే ఛాన్స్ ఉంది. ఇచ్చింది అరకొర లబ్ధిదారులకే కానీ ఎన్నికల కోడ్ గురించి తెలిసే పథకాలు ప్రారంభించారా? అనే విమర్శలు మూట గట్టుకుంటోంది సర్కార్. దీంతో తెలంగాణ ప్రజలు ఆందోళన చెందుతున్నారు. తెలుగురాష్ట్రాల్లోఎమ్మెల్సీఎన్నికలకు షెడ్యూల్ విడుదల అయింది. తెలంగాణలో రెండు ఉపాధ్యాయ, ఒక పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి ఎన్నికలు జరుగనుండగా ఏపీలో రెండు పట్టభద్రుల, ఒక ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి జరుగుతాయి. ఎన్నికలకుఫిబ్రవరి 03న నోటిఫికేషన్ విడుదల కానుంది. ఫిబ్రవరి 11న నామినేషన్ల పరిశీలన, 13 వ తేదీ వరకు నామినేషన్ల ఉప సంహరణ ఉంటుంది. ఫిబ్రవరి 27న పోలింగ్, మార్చి 03న ఓట్ల లెక్కింపు పూర్తి కానున్నాయి.



# మహాత్ముడికి గవర్నర్ జిష్ణుదేవ్, సిఎం రేవంత్ నివాళి

**హైదరాబాద్- నీలగిరివార్త :**
జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా పలువురు ప్రముఖులు నివాళి అర్పించారు. గ్రామస్థాయి నుంచి రాజధాని వరకు బాపూకు నివాళి అర్పించారు. ఈ క్రమంలో హైదరాబాద్ బాపుఘాట్ లో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు ,పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి,డీజీపీ జితేందర్, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి,పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్, ఉన్నతాధికారులు నివాళులు అర్పించారు. బాపూఘాట్ చేరుకున్న వీరంతా బాపూ విగ్రహం వద్ద పూలు అర్పించి నివాళి అర్పించారు. సర్వమత ప్రార్థనలు సాగాయి. దేశం కోసం ప్రాణాలు అర్పించిన పలువురు ప్రముఖుల త్యాగాలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.

## ప్రజలు ఎవరి వైపు?

మొదటిపేజీ తరువాయి..
మన్నే సతీష్ అన్నారు. ఈరోజు ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ అసలు రూపం తెలుసుకోవడం కోసమే తాము ఈ పోల్ పెట్టినట్లు చెప్పారు. బీఆర్ఎస్ సోషల్ మీడియా తప్పుడు ప్రచారం ప్రజలకు తెలిసిపోయిందన్నారు. అమెరికా నుండి బీఆర్ఎస్ సోషల్ మీడియా బీఆర్ఎస్ సోషల్ మీడియా అమెరికా నుండి నడుస్తోందని ఆరోపించారు.బాట్ యూజర్స్ తో పామ్ హౌస్ పాలన కావాలని ట్యాగ్ చేశారన్నారు. కేవలం పరిపాలన విధానం గురించే పోల్ చేశామన్నారు ప్రజల వద్ద పరిపాలన ఉండాలా? ఫామ్ హౌజ్ పాలన ఉండాలా? అని తాము పోల్ పెట్టామన్నారు.ఇది ఏ నాయకుడికి ఈ పోల్ తో సంబంధం లేదన్నారు.

**కేసీఆర్ ఫామ్ హౌజ్ పాలన ఎవరూ కోరుకోరు**

సమాజం పట్ల బాధ్యత ఉన్నవారు ఎవరూ ఫామ్ హౌజ్ పాలన కావాలని కోరుకోరన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఫామ్ హౌజ్ పాలన కావాలని ట్యాగ్ చేసి పోస్ట్ చేలన్నారు. బీఆర్ఎస్ సోషల్ మీడియా కోసం కొణతం దిలీప్ ప్రభుత్వ డబ్బులు రూ.13 కోట్లు ఖర్చు పెట్టాడని ఆరోపించారు. కాంగ్రెస్ సోషల్ మీడియాకు కార్యకర్తలు స్వచ్ఛందంగా పని చేస్తున్నారన్నారు. పార్టీ లైన్ లో తమ సోషల్ మీడియా పని చేస్తోందన్నారు. లేకుంటే బీఆర్ఎస్ సోషల్ మీడియాను తొక్కుతం అని సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ సోషల్ మీడియాలో పని చేస్తున్నది పెయిడ్ వ్యక్తులన్నారు.

## 2న సమగ్ర సర్వే నివేదిక

మొదటిపేజీ తరువాయి..
చేపట్టిన ఈ సర్వే దేశవ్యాప్తంగా అందరి దృష్టిని ఆకర్షించిందని జాతీయ స్థాయిలో రాష్ట్ర ప్రభుత్వ ప్రయత్నం పట్ల ప్రశంసలు అందుతున్నాయని పేర్కొన్నారు.

**విస్తృత స్థాయిలో చేపట్టిన సర్వే ప్రక్రియ**

గత ఏడాది ఫిబ్రవరి 4న సీఎం రేవంత్ నేతృత్వంలో భేటీ అయిన రాష్ట్ర మంత్రివర్గం ఇంటింటి సర్వే ద్వారా కుల గణన చేపట్టాలని నిర్ణయించిన విషయం తెలిసిందే! ఈ అంశంపై సబ్ కమిటీ ఏర్పాటు, పరిశీలన తర్వాత నవంబర్ 6న 'సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే-2024 ప్రారంభించారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో డిసెంబర్ మొదటి వారంలో సర్వే పూర్తయింది. ఎన్యుమరేటర్లు, సూపర్‌వైజర్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు కలిపి దాదాపు లక్ష మంది వరకు ఉద్యోగులు పాలుపంచుకున్నారు. రాష్ట్రంలోని దాదాపు 1.16 కోట్ల కుటుంబాలను సర్వేకోసం గుర్తించగా 96 శాతం కుటుంబాల వివరాలను సర్వే బృందాలు సేకరించాయి. కొన్నిచోట్ల కుటుంబాలు సర్వేకు నిరాకరించటం, ఇళ్లకు తాళాలు ఉండటం,అందుబాటులో లేకపోవటంతో మిగతా కుటుంబాల వివరాల సేకరణ జరగలేదని అధికారులు సమీక్షలో వివరించారు.

## 15 ప్రాజెక్టులకు రూ. 44,776 కోట్ల పెట్టుబడులు

మొదటిపేజీ తరువాయి..
నుమతి లభించింది. కొప్పర్తి ఎలక్ట్రానిక్ మాన్యుఫ్యాక్చరింగ్ క్లస్టర్ లో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటుకు ఆమోదం పడింది. పెట్టుబడులు త్వరితగతిన గ్రౌండ్ అయ్యేలా అధికారులు ట్రాకింగ్ చేయాలని సీఎం సూచించారు. దావోస్‌లో ఆసక్తి చూపిన డీపీ వరల్డ్, ఏపీ ముల్లర్ మార్స్క్ వంటి సంస్థలతో సంప్రదింపులు జరపాలని సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశించారు. గత రెండు సమావేశాల్లో ఆమోదం పొందిన ప్రాజెక్టుల స్థితిగతులపైనా ఈ సమావేశంలో చర్చించారు. ఒప్పందాలపై పరిశ్రమల యాజమాన్యాలతో నిరంతర చర్చల ద్వారా సాధ్యమైనంత త్వరగా ప్రాజెక్టులు గ్రౌండ్ అయ్యేలా చూడాలని సీఎం సూచించారు. అధికారులు, మంత్రులు పెట్టుబడులను ట్రాక్ చేయడం ద్వారా త్వరితగతిన ఫలితాలు చూపించాలని తెలిపారు. తీవ్రమైన పోటీ నెలకొన్న నేటి పరిస్థితుల్లో ఫలితాలు రావాలంటే స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అమలు చేసి చూపాలని అధికారులకు సీఎం సూచించారు. రాష్ట్ర స్థాయిలో అనుమతులు, క్షేత్ర స్థాయిలో పనులపై కలెక్టర్లతో సమీక్ష చేయాలని ప్రధాన కార్యదర్శికి సీఎం సూచనలు చేశారు. పెట్టుబడులపై దిగ్గజ సంస్థల నుంచి, జాతీయ, అంతర్జాతీయ పారిశ్రామిక వేత్తల నుంచి వస్తున్న స్పందన సంతృప్తికరంగా ఉందని అభిప్రాయపడ్డారు. ప్రతి అవకాశాన్ని రాష్ట్రానికి పెట్టుబడులు సాధించేందుకు ఉపయోగించుకోవాలని ఈ సమావేశంలో సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## కాంగ్రెస్ పాలనలో తెలంగాణ వందేళ్లు వెనక్కి

మొదటిపేజీ తరువాయి..
కాని పరిస్థితి ఏర్పడింది. సచివాలయంలో ఏసీ గదుల్లో కూర్చొని తయారు చేసిన లబ్ధిదారుల జాబితాను గ్రామాల్లోకి తీసుకొచ్చి చదువుతున్నారు. ప్రజలు, బీఆర్ఎస్ కార్యకర్తలు అధికారులను నిలదీస్తే అది తుది జాబితా కాదని మాటమారుస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ తమ కార్యకర్తలకు మాత్రమే ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, రేషన్ కార్డులు ఇచ్చే ఆలోచనతో ఉంది. తాము చెప్పినవాళ్ళకే పథకాలు వస్తాయని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ప్రకటనలు చేస్తున్నారని కవిత పేర్కొన్నారు. ప్రజలను మభ్యపెట్టి ఎక్కువకాలం పరిపాలించలేరు. అలవిగాని హామీలిచ్చి ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేసింది. యూరియా కోసం రైతులు మళ్లీ లైన్లు కట్టే పరిస్థితి వచ్చింది. కరెంటు ఎప్పుడొస్తుందా ఎప్పుడు పోతుందా అనే తెలియని దుస్థితి ఏర్పడింది. చెరువులను ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. కాళేశ్వరం ప్యాకేజీ 21 పనులు పూర్తి చేయలేని చేతగాని ప్రభుత్వం అని కవిత ధ్వజమెత్తారు. పెన్షన్ మొత్తాన్ని పెంచకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసింది. కేసీఆర్ హయాంలో ఇచ్చిన పెన్షన్లే ఇంకా ఇస్తున్నారు. పెన్షన్ మొత్తాన్ని పెంచడంపై ప్రజలు ప్రశ్నిస్తున్నారు. 18 ఏళ్లు నిండిన ఆడపిల్లలకు స్కూటీలు ఏమైయ్యాయి..? తెలంగాణను ఆంధ్రలో కలిసి మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు కూడా అదే ఒరవడిని కొనసాగిస్తోంది. కాంగ్రెస్ చరిత్ర మొత్తం మోసాల చరిత్ర, దగా చరిత్ర. కేసీఆర్ అర్హులైన అందరికీ పారదర్శకంగా పథకాలను అందించారు. కేసీఆర్ హయాంలో నేరుగా లబ్దిదారులకే కోట్లాది రూపాయలు వెళ్లాయి. కొత్తగా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నదేమీ లేదు. బీఆర్ఎస్ హయాంలో మంజూరు చేసిన పనులను తామే చేశామని చెప్పడమే తప్పా ప్రభుత్వం చేస్తున్నదేమీ లేదు. ఎల్లారెడ్డి పాఠశాలలో విషాహారం తిని విద్యార్థులు అస్వస్థతకు గురికావడం బాధాకరం. కేసీఆర్ పెట్టిన గురుకులాలను కూడా నడపడం కాంగ్రెస్ ప్రభుత్వానికి చేతకావడం లేదు. పసుపు పంటకు కనీస మద్దతు ధర ప్రకటించడానికి బీజేపీ తక్షణమే చర్యలు తీసుకోవాలి అని ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు.

## అభివృద్ధికి నిధులు అడిగితే అరెస్టు చేస్తారా : హరీశ్‌రావు

**హైదరాబాద్- నీలగిరివార్త :**
జీహెచ్ఎంసీ బీఆర్ఎస్ కార్పొరేటర్ల అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాం అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. హైదరాబాద్ నగర అభివృద్ధి కోసం నిధులు ఇవ్వాలని అడిగితే అరెస్టులు చేస్తారా? అని కాంగ్రెస్ సర్కార్‌పై మండిపడ్డారు. రాష్ట్రానికి గుండె కాయ లాంటి హైదరాబాద్ నగరాన్ని నిర్లక్ష్యం చేస్తున్న మీ వైఖరిని నిలదీస్తే మార్షల్స్‌తో కార్పొరేటర్లను బడ్జెట్ కౌన్సిల్ నుంచి బయటికి పంపిస్తారా? అని రేవంత్ సర్కార్‌పై హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. బడ్జెట్ మీద ఎలాంటి చర్చ లేకుండానే అమోదిస్తున్నట్లు ప్రకటించడం అప్రజాస్వామికం. మీ నిరంకుశ వైఖరికి ఇది మరో నిదర్శనం. ప్రజల తరుపున ప్రశ్నించే ప్రజాప్రతినిధుల గొంతు నొక్కాలని చూస్తే సహించేది లేదు. అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నామని హరీశ్‌రావు పేర్కొన్నారు.





## దేశ ద్రోహం కేసు గాంధీ ఎదురుకున్నారు : ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి..

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**
మంచిర్యాల జిల్లా చెన్నూర్ నియోజకవర్గ శాసనసభ్యుడు డాక్టర్ వివేక్ వెంకటస్వామి గురువారం నియోజకవర్గంలోని మందమర్రి, రామకృష్ణ పూర్, జైపూర్ లలో జరిగిన వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. రామకృష్ణాపూర్ పట్టణంలో జరిగిన మహాత్మా గాంధీ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ శాంతియుత మార్గంలో బాపూజీ చేసిన పోరాటం అందరికీ ఆదర్శం అని అన్నారు. అహింసా మార్గంలో భారత దేశానికి స్వాతంత్రం సాధించి పెట్టిన మహనీయులు గాంధిజీ అని ప్రతి ఒక్కరూ గాంధీ మహాత్ముని ఆదర్శంగా తీసుకోవాలని, గాంధీజీ చూపిన బాటలో నేటితరం నడస్తు అయన ఆశయాలను కొనసాగించాలని, దేశం కోసం తన జీవితాన్నే త్యాగం చేసిన ఆణిముత్యం ఆదర్శమూర్తి గాంధీ అని అన్నారు. సత్యం, అహింస సిద్ధాంతాల ద్వారా ప్రపంచానికి శాంతి సందేశాన్ని చాటిన మహనీయుడు, గాంధీజీ కలలు కన్న గ్రామస్వరాజ్యం సాధించడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కోరారు. జాతి వివక్షతకు వ్యతిరేకంగా పోరాడిన ప్రపంచ గొప్ప యోధుడు సత్యశోధకుడు బాపు అని అన్నారు. దేశం కోసం దక్షిణాఫ్రికా నుండీ మొదలైన తన ప్రస్థానంలో అనేక ఒడిదుడుకులు వచ్చాయని బ్రిటిష్ ప్రభుత్వం బాపూజీ పై దేశ ద్రోహం కేసు సైతం మోపింది అని గుర్తుచేశారు. సత్యం సమత అన్వేషణలో బాపూజీ బాటసారి అని మాతృభూమికి కాకుండా ప్రపంచ దేశాలు బాపూజీని ఆదర్శంగా తీసుక్కున్నాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో బండి సదానందం, గండ్ల సమ్మయ్య, అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డికి వాస్తు భయం?

మొదటిపేజీ తరువాయి..
కేటీఆర్ మెడకు ఎఫ్-1 రేసింగ్ కేసు చుట్టుకోగా, కేసీఆర్ మెడకు ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరం, విద్యుత్ ప్రాజెక్టుల కేసులు చుట్టుకునేలా ఉన్నాయి. కనుక కేసీఆర్ నేటికీ ఫామ్‌హౌస్‌లోనే మౌనంగా ఉండిపోయారు. కేసీఆర్ వాస్తు లెక్కలన్నీ చూసుకొని కట్టించిన కొత్త సచివాలయంలో ప్రధాన ద్వారానికి కొన్ని మార్పులు చేర్పులు చేయించారు. కానీ ఇంకా ఆయనలో భయం పోయిన్నట్లు లేదు. బహుశః అందుకేనేమో కమాండ్ కంట్రోల్ సెంటర్‌లోనే మంత్రులు, అధికారులతో సమావేశాలు ఇటీవల తెలంగాణలో సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించింది ప్రభుత్వం. ఆ నివేదికపై సిఎం రేవంత్ రెడ్డి గురువారం కమాండ్ కంట్రోల్ సెంటర్‌లోనే మంత్రులతో, అధికారులతో సమావేశమయ్యి చర్చించారు. కేసీఆర్ వందల కోట్లు ఖర్చు చేసి నగరం నడిబొడ్డున సకల సౌకర్యాల తో వాస్తు ప్రకారం కట్టించిన సచివాలయం ఉండగా, రేవంత్ రెడ్డి కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో కీలకమైన సమావేశాలు నిర్వహిస్తుండటం గమనిస్తే,ఆయన కూడా సచివాలయంలో అడుగుపెడితే అధికారం కోల్పోతానని భయపడుతున్నారా?అనే సందేహం కలుగక మానదు.

## సెక్రటేరియట్‌లో నకిలీ ఉద్యోగి హల్‌చల్!

మొదటిపేజీ తరువాయి..
పట్టుకున్నారు. సీఎం రేవంత్ రెడ్డి నిన్న సచివాలయంలో ప్రెస్ మీట్ పెట్టిన రోజునే భాస్కర్ రావును ఎస్పీఎఫ్ పోలీసులు పట్టుకున్నారు. భాస్కర్ రావుకు మైనార్టీ డిపార్ట్మెంట్ సెక్షన్ ఆఫీసర్ వి. ప్రశాంత్ కారు డ్రైవర్ రవి ఫేక్ ఐడీ కార్డు తయారు చేయించినట్లుగా ఎస్పీఎఫ్ ఇంటెలిజెన్స్ గుర్తించింది. రెవెన్యూ శాఖ జూనియర్ అసిస్టెంట్ గా ఫేక్ ఐడీ కార్డుతో చలామణి అవుతున్న భాస్కర్ రావు తో పాటు అతనికి సహకరించిన డ్రైవర్ రవిని ఇంటెలిజెన్స్ ఫిర్యాదుతో సైఫాబాద్ పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. కేసు నమోదు చేసి ఏ1గా భాస్కర్ రావు.ఏ2 గా డ్రైవర్ రవిపై ఎఫ్ ఐఆర్ చేశారు.




printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/11957/2009. Cell No : 96765 49223.

NEELAGIRI VARTHA TELUGU DAILY
neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

తెలుగు దిన పత్రిక
మన కోసం మన వార్త
తెలంగాణ ఉమ్మడి జిల్లాలు
శుక్రవారం
31-1-2025




## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబానికి ఆర్థిక సాయం



**ఎమ్మిగనూరు నీలగిరి వార్త (30 జనవరి)**
ఎమ్మిగనూరు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు ఎమ్మిగనూరు మండలం, బోడబండ – చెన్నాపురం రోడ్డు మధ్యలో నిన్న జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కోటెకల్ గ్రామవాస్తువలు అయిన గాంధాళం సామెల్ , ఆతని కుమారుడు గాంధాళం గౌతం లా మృతి చెందడం బాధాకరం, సామేలు భార్య త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం వారి కుటుంబానికి 10,000 రూపాయల ఆర్థిక సహాయం మండల నాయకుల ద్వారా మృతుల కుటుంబ సభ్యులకు అందజేశారు. అలాగే మృతి చెందిన కుటుంబీకులకు తెలుగుదేశం పార్టీ అండగా నిలుస్తుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## నెహ్రూ యువ కేంద్రం స్పోర్ట్స్ మీట్‌లో జార్జి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థుల ప్రతిభ




**పెద్దారవీడు,, జనవరి 30, గురువారం, నీలగిరి వార్త :**
స్థానిక డాక్టర్. శ్యామ్యూల్ జార్జ్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు కేంద్ర ప్రభుత్వ యువజన మరియు క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో లో గల నెహ్రూ యువకేంద్రం స్పోర్ట్స్ మీట్ లో ప్రతిభ కనుపరచారని ప్రిన్సిపాల్ డాక్టర్ రాజబాబు ఒక ప్రకటన లో తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ బుధవారం జిల్లా పరిషత్ ఉన్నత బాలుర పాఠశాల క్రీడా మైదానం లో జరిగిన కబడి మరియు వాలీబాల్ పోటీల లో ద్వితీయ బహుమతి గెలుచుకున్నారు అని ప్రిన్సిపాల్ డాక్టర్ రాజబాబు తెలిపారు. విజేతలు కబడి కెప్టెన్ హేమంత్, శివ వాలీబాల్ కెప్టెన్ సంతోష్, సూర్య, టీం సభ్యులను మరియు ఫిజికల్ డైరెక్టర్ల జయరావు, విక్రమ్ లను కళాశాల సాంకేతిక సలహాదారు మరియు మాజీ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ రాజబాబు, అకడమిక్ డీన్ డాక్టర్ మస్తానయ్య, వివిధ విభాగాధిపతులు,అధ్యాపక అధ్యపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మిగనూరులో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం



**ఎమ్మిగనూరు నీలగిరి వార్త (30 జనవరి)**
ఎమ్మిగనూరు పట్టణంలోని 18వ వార్డులో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం విజయవంతంగా నిర్వహించబడింది. ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ బుట్టా రేణుక ఆదేశాల మేరకు, పట్టణ అధ్యక్షులు కామర్తి నాగేశప్ప ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశానికి 18వ వార్డు కౌన్సిలర్ బోయ రంగమ్మ వార్డు ఇన్‌చార్జ్ సోమేశ్ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో మునిసిపల్ వైస్ చైర్మన్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు డి. నజీర్ అహమ్మద్ చేనేత జిల్లా అధ్యక్షులు ఎం.కె. శివ ప్రసాద్ కో-ఆప్షన్ మెంబర్ అబ్రార్ మాట్లాడుతూ ఈ సమావేశంలో 18వ వార్డులో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలు, కార్యకర్తల అభిప్రాయాలు గురించి విస్తృతంగా చర్చించారు. పార్టీ నిర్ణయాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, బుట్టా రేణుక విజయం సాధించేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలి అని నాయకులు పిలుపునిచ్చారు. కార్యకర్తల్లో నూతనోత్సాహాన్ని నింపిన ఈ సమ్మేళనం ఉత్సాహపూర్వకంగా సాగింది. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో సహకరించిన మేరపకాయల శ్రీను,వెంకటేషు, నర్సోజి, శ్రీనివాసులు, బుద్దెంసాబ్,నరసింహులు,నాగేష్,రంగన్న తదితరులు ప్రతి ఒక్కరికీ పట్టణ అధ్యక్షులు కామర్తి నాగేశప్ప కృతజ్ఞతలు తెలిపారు.

## ఉత్తమ సేవ అవార్డు పొందిన కానిస్టేబుల్ నాగరాజు




**మార్కాపురం,జనవరి 30గురువారం నీలగిరివార్త**
మార్కాపురం పట్టణ పోలీస్ స్టేషన్ నందు విధులు నిర్వహిస్తున్న దండూరి నాగరాజు (హెడ్ కానిస్టేబుల్ ) 76 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా నాగరాజు ఉత్తమ సేవలను గుర్తించి జిల్లా స్థాయిలో కలెక్టర్ శ్రీమతి తమిమ్ అన్సరియా మరియు జిల్లా పోలీసు సూపరిండెంట్ దామోదర్ చేతుల మీదుగా ఉత్తమ సేవ ప్రశంస పత్రం పొందిన దండూరి నాగరాజునూ అభినందించిన ట్రాఫిక్ ఎస్ఐ అహరోన్ ఆత్మాభిమానం చాటిన మిత్రులు కమలపురి శ్రీని వాసులు, ఇబ్రహీం, శివ, సర్దార్, ఖాజావలి ఇరువురిని ఘనంగా సత్కరించి అభిమానం చాటారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు

**డాక్టర్ల సహకారంతో ముందుకు వెళతా**
**అన్ని రకాల వైద్యానికి ప్రభుత్వ ఆసుపత్రి సిద్ధం**
**ప్రభుత్వ ఆసుపత్రిలో గణనీయంగా సాధారణ కాన్పులు**
**ప్రభుత్వ ఆసుపత్రిలో నిష్ణాతులైన వైద్యులు**
**పేద ప్రజల నమ్మకాన్ని మరింత బలపరుస్తాం**
**అందరం కలిసి పని చేస్తేనే ఆసుపత్రి అభివృద్ధి**
**డాక్టర్ రవి ప్రకాష్ ఆసుపత్రి సూపర్డెంట్**



**దేవరకొండ నీలగిరి వార్త**
పేద ప్రజలకు వైద్య దేవాలయంగా తీర్చిదిద్దడం కోసం తన వంతు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని దేవరకొండ ప్రాంతీయ ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ రవి ప్రకాష్ అన్నారు. తనపై నమ్మకంతో డిసిహెచ్ ఇన్చార్జిగా బాధ్యతలు అప్పగించారని ఉదయం నుండి సాయంత్రం వరకు తన పర్యవేక్షణలో ఆసుపత్రిని జిల్లాలోనే మొదటి వరుసలో నిలబెడతానని తెలిపారు. గురువారంస్థానికమీడియాబృందం ఆస్పత్రి లోని సమస్యలపై ఆయనను కలిసి పలువివరాలు అడిగారు

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో ఎలాంటి సమస్యలు లేవని చిన్న చిన్న సమస్యలు ఉన్నప్పటికీ వాటిని త్వరలో పరిష్కరిస్తారని తెలిపారు,

బుధవారం వైద్య విధాన పరిషత్ కమిషనర్ అజయ్ కుమార్ ఆసుపత్రిని సందర్శించిన సమయంలో ఆస్పత్రిలోని కొన్ని దీర్ఘకాలంకంగా ఉన్న సమస్యలను ఆయనకు వివరించగా రక్త పరీక్షలు నిర్వహించే ఆరు లక్షల విలువైన ఆటో అనలైజర్స్, మరియు మంచినీటి కొరత తీర్చడానికి బోరు మోటర్, గర్భిణీ స్త్రీలు కూర్చోవడానికి 25 స్టీల్ బెంచీలు, ఒక డెంటల్ చేర్, మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు, అలాగే జనవరి నెలలో మొత్తం 115 ప్రసవాలకు గాను 42 సీజరేషన్ ఆపరేషన్లు చేసి 73 సాధారణ ప్రసవాలు చేసినట్లు ఆయన తెలిపారు, ముఖ్యంగా దేవరకొండ ప్రాంతీయ ఆసుపత్రికి వచ్చే గర్భిణీల కు సాధారణ ప్రసవాలు చేయడానికి ఆసుపత్రి సిబ్బంది ప్రత్యేక చొరవ తీసుకున్నట్లు ఆయన తెలిపారు, ఇక ముందు ప్రాంతీయ ఆసుపత్రి డాక్టర్లు సమయపాలన పాటించే విధంగా చర్యలు తీసుకోనట్లు తెలిపారు, ఆసుపత్రి అభివృద్ధిలో భాగంగా స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ మరియు ప్రజాప్రతినిధుల సహకారంతో ఆసుపత్రి లోని పరికరాల కొరతను తీర్చ నున్నట్లు ఆయన తెలిపారు, ఎమ్మెల్యే బాలునాయక్ ప్రత్యేక చొరవ తీసుకొని త్వరలో 100 పడకలుగా ఉన్న ఆసుపత్రి 200 పడకలుగా అప్ గ్రేడ్ చేసి దేవరకొండ నియోజకవర్గం లోని ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే విధంగా ఎమ్మెల్యే బాలు నాయక్ కృషి ఎనలేనిదని ఆయన అన్నారు, దేవరకొండ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి రోజుకు దాదాపు 609 అవుట్ పేషెంట్లు వస్తున్నారని తెలిపారు, ప్రస్తుతం ఇన్ పేషెంట్లుగా సాధారణ రోగులు మరియు డెలివరీ అయిన వారితో కలిపి 100 మంది దాకా ఉన్నారని తెలిపారు, ఆసుపత్రి పరిశుభ్రత కోసం ప్రత్యేక చర్యలు తీసుకోనున్నట్లు ఆయన తెలిపారు, ముఖ్యంగా దేవరకొండ ప్రాంతీయ ఆసుపత్రిలో ఉన్న డాక్టర్ల అందరి సహకారంతో ప్రజలకు ఆరోగ్యకరమైన సేవలను అందించి ఎవరికి ఎలాంటి ఇబ్బందులు కలవకుండా చర్యలు తీసుకుంటారని ఆయన తెలిపారు.

# సూర్యాపేటలో కనీవిని ఎరుగని రీతిలో వాసవి మాత శోభ యాత్ర

- ప్రత్యేక ఆకర్షణగా నాసిక్ రాండోల్ బృందం
- కోలాటాలతో మహిళల నృత్యాలు
- దేవాలయం నుండి పట్టణంలో పెద్ద ఎత్తున శోభాయాత్ర
- తరలి వచ్చిన ఆర్యవైశ్యులు
- వాసవి మాతకు జై అంటూ మారు మ్రోగిన బానుపురి
- 102 ఆర్యవైశ్య గోత్రీకుల వాసవి మాత మాల ధారణ ప్రత్యేక ఆకర్షణ
- శోభాయాత్రను ప్రారంభించిన వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఇరుకుళ్ళ రామకృష్ణ, ప్రముఖ వ్యాపారవేత్త ఇమ్మడి సోమనరసయ్య





నీలగిరి వార్త, సూర్యాపేట:–
వాసవి మాతకి జై .. వాసవి మాతాకీ జై అంటూ సూర్యాపేట పట్టణం హోరెత్తింది. చల్లని సాయంకాల వేళ సూర్యాపేట శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం నుండి ప్రారంభమైన శ్రీ వాసవి మాత శోభాయాత్ర నాసిక్ కు చెందిన రాండోల్ బృందం, 102 గోత్రికుల వాసవి మాలాధారణ భక్తులు,పెద్ద ఎత్తున మహిళల కొలాటాలతో ప్రారంభమైన శోభాయాత్ర సూర్యాపేట జిల్లా కేంద్రంలో అంగరంగ వైభవంగా కనివిని ఎరుగని రీతిలో సాగింది. సూర్యాపేట జిల్లా నుండే కాకుండా చుట్టుపక్కల జిల్లాల నుండి ఆర్యవైశ్య ప్రముఖులు పెద్దఎత్తున పాల్గొని శోభాయాత్రను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ చైర్మన్ ఇరుకుల్ల రామకృష్ణ, ప్రముఖ వ్యాపారవేత్త ఇమ్మడి సోమ నరసయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు, సుధాకర్ పీవీసి అధినేత మీలా మహదేవ్ జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మా శెట్టి అనంతరాములు, శోభాయాత్రకు జెండా ఊపి ప్రారంభించారు. శ్రీ వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవాలను పురస్కరించుకొని నాలుగో రోజు గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో పెద్ద ఎత్తున శోభాయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవి ఇంటర్నేషనల్ చైర్మన్ ఇరుకుల రామకృష్ణ మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా కేంద్రంలో పెద్ద ఎత్తున వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవాన్ని పురస్కరించుకొని శోభాయాత్ర నిర్వహించుకోవడం సంతోషకరమన్నారు. శ్రీ వాసవి మాత ఉత్సవ విగ్రహాన్ని సూర్యాపేటలో శోభయాత్రగా నిర్వహించడం వల్ల లోక పావని శ్రీ వాసవి మాత కరుణాకటాక్షాలు ఆర్యవైశ్యులు, సూర్యాపేట పట్టణ ప్రజలు చల్లగా ఉంటారని తెలిపారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ చైర్మన్ ఇరుకుల రామకృష్ణ మాట్లాడుతూ సూర్యాపేట లో శ్రీ వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవాన్ని పురస్కరించుకొని వేలాది మందిగా పండుగ వాతావరణంలో శోభాయాత్ర నిర్వహించుకోవడం సంతోషకరమన్నారు. నిత్యం దేవాలయంలో ఉండే వాసవి మాత ఉత్సవ విగ్రహం సూర్యాపేటలో శోభయాత్రగా నిర్వహించడం వల్ల లోక పావని శ్రీ వాసవి మాత కరుణాకటాక్షాలు ఆర్యవైశ్యులు, సూర్యాపేట పట్టణ ప్రజలను చల్లగా చూస్తుందని చెప్పారు. శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం, శ్రీ వాసవి మాల ధారణ కమిటీ, అన్ని వాసవి క్లబ్బుల ఆధ్వర్యంలో జరిగిన ఈ శోభాయాత్రలో వాసవి దేవాలయం అధ్యక్షులు సింగిరికొండ రవీందర్, ప్రధాన కార్యదర్శి ఈగ వెంకటేశ్వర్లు, కోశాధికారి పోలా రాధాకృష్ణ నిర్వాహకులు పబ్బతి వేణుమాధవ్ కలకోట లక్ష్మయ్య, తోట శ్యామ్, వాసవి క్లబ్ గవర్నర్ రాచ కొండ విజయలక్ష్మి, ఈగా దయాకర్ , కక్కిరేణి శ్రీనివాసు ,గుండా శ్రీధర్ ,చల్లా లక్ష్మీకాంత్, మీలా వంశీ, వెంపటి శబరి, యమా సంతోష్, వంగవీటి గురుమూర్తి, రాచకొండ శ్రీనివాసు, నూక రవి,రుద్రంగి రవి,గుమ్మడవెల్లి శ్యామ్, వెంపటి రవి తేజ, దేవర శెట్టి సత్యనారాయణ, గుండా శ్రీదేవి , బోనగిరి విజయ్ కుమార్,బెలిదే శ్రీనివాస్, గుండా ఉపేందర్, బజ్జూరి శ్రీనివాసు , తెరటపల్లి సతీష్, తల్లాడ సోమయ్య,చల్లా లక్ష్మయ్య, కల కోట అనిత, బిక్కుమళ్ళ లక్ష్మి, పబ్బతి వసంత,దేవర శెట్టి కవిత,గుండా సుధామాధురి,దేవర శెట్టి ఉమా రాణి,రాచకొండ జ్యోతి,జూలకంటి సంధ్య, తేడ్ల పల్లవి, మిట్టపల్లి రమేష్ శ్రీదేవి,గుండా ప్రేమ లత, మొరిశెట్టి నివేదిత తదితరులు పాల్గొన్నారు.

# మహాత్ముడిని బలిగొన్న విద్వేషపు తూటా...

నీలగిరి వార్త ప్రతినిధి

మహాత్మా గాంధీ అంటే కుల, మత, లింగ సమానత్వాన్ని ఆకాంక్షించిన వ్యక్తి, అతను ఎన్ని అంశాలు మాట్లాడినా, ఎన్ని ఉద్యమాలు చేసినా, అసమానతలు తొలగించడం, సమానత్వం సాధించడమే గాంధీ మొదటి ఆశయంగా చూడాలి.'
అంటూ గాంధీజీ మెమోరియల్ స్పీచ్లో మార్క్సిస్టు యోధుడు కా. పుచ్చలపల్లి సుందరయ్య మాట్లాడిన మాటలివి. న్యాయవాద వృత్తిలో భాగంగా ఒక ఏడాది కోసం దక్షిణాఫ్రికా వెళ్లి, 21 ఏండ్లు అక్కడే జీవించారు గాంధీజీ. భారతీయులపై అక్కడ జరుగుతున్న అనేక వివక్షతలపై పోరాడారు. సత్యాగ్రహాన్ని మార్గంగా ఎంచుకున్నారు. హక్కుల కోసం చేసిన పోరాటాలు కొంత మేరకు ఫలితాల్ని కూడా సాధించాయి. గాంధీజీకి రైలులో జరిగిన అవమానం గురించి చరిత్ర పుస్తకాలు చెబుతాయి. స్వయంగా వివక్షతను అనుభవించి దానికి వ్యతిరేకంగా పోరాడారు ఆయన 1914లో భారత దేశానికి వచ్చి, అనతికాలంలోనే కాంగ్రెస్ పార్టీలో కీలక నాయకుడిగా ఎదిగారు. తన జీవితంలో ముఖ్యమైన సూత్రాలు, సమానత్వం, సోదర భావం, అహింస, సత్యాగ్రహం. వీటిని ఆచరించి చూపెట్టాడు. చంపారన్ ఉద్యమంతో మొదలై, ఖిలాఫత్, సహాయ నిరాకరణ, ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా లాంటి స్వాతంత్ర్యోద్యమాలకు నాయకత్వం వహించారు గాంధీజీ. స్వదేశీ నినాదంతో దేశాన్నంతా ఏకతాటిపైకి తీసుకొచ్చారు. విదేశీ వస్తువుల బహిష్కరణకు పిలుపునిచ్చారు. వృత్తిదారుల పనిముట్టుగా ఉన్న చరఖాను స్వాతంత్ర్యోద్యమ చిహ్నం చేశాడు గాంధీ. అప్పటి ఉన్నత వర్గాల గుంపుగా ఉన్న కాంగ్రెస్ పార్టీని, సామాన్య జనానికి చేరువ చేశారు. పేద, మధ్య తరగతి వర్గాలకు, రైతులకు కాంగ్రెస్ పార్టీలో ప్రాతినిధ్యంకల్పించింది మహాత్ముడే. ఏ సోషల్ మీడియా లేని కాలంలో దేశాన్ని ఒక్క మాటమీద నడిపించిన సమ్మోహన శక్తి అతను. సాధించు లేదా – మరణించు అనే నినాదం ఎత్తుకుని చివరి ఘట్టంలో స్వాతంత్ర్యం కోసం దేశ యువత లంఘించేలాగా స్ఫూర్తి నింపారు. గాంధీజీ జీవితంలో రెండు సార్లు సుదీర్ఘకాలంగా జైలు జీవితాన్ని గడిపాడు. 1922లో సహాయ నిరాకరణోద్యమంలో రెండేండ్లు, 1942లో క్విట్ ఇండియా ఉద్యమంలో మరో రెండేండ్లు జైలు జీవితాన్ని అనుభవించారు. అనేక సందర్భాల్లో నిర్బంధాలను ఎదుర్కొ న్నారు. హత్యాయత్నాలకు గురయ్యారు. 33 ఏండ్లపాటు భారతదేశ స్వాతంత్ర్యోద్యమంలో కలికితురాయిగా నిలిచారు. ప్రపంచ స్వాతంత్ర్యోద్యమాల చరిత్రలో ఒక ఉద్యమానికి నాయకత్వం వహించి, అది విజయం సాధించాక పదవులు తీసుకోకుండా ఉన్న అరుదైన వ్యక్తి గాంధీజీ. అలాంటి వ్యక్తిపైట్కట తూటా పేల్చిన క్రౌర్యం ఎక్కడిది? ఎవరిది?

గాంధీజీపై మతోన్మాది తూటా ఎందుకు పేలింది?
గాంధీజీని గాడ్సే ఎందుకు చంపాడంటే అనే హెడింగ్తో వాట్సాప్ యూనివర్సిటీ పుంకానుపుంకాలుగా సిలబస్సు తయారు చేసి దేశంపై రుద్దే ప్రయత్నం చేస్తోంది. గాంధీజీ ముస్లింలకు అనుకూలమైన వైఖరి తీసుకు న్నాడని ఆరోపిస్తారు. కుల, మత వైషమ్యాలు లేకుండా అన్నదమ్ముల్లా దేశ ప్రజలు కలిసి మెలిసి బతకాలని గాంధీజీ కోరుకున్నారు. అంటరానివారుగా ఊరికి దూరంగా నెట్టబడ్డ దళితులను 'హరిజనులుగా' పిలిచారు గాంధీ. దళితవాడల్లో యాత్రలు చేశారు. ఆ సందర్భంగా అగ్ర కులోన్మాదులు రాళ్లు విసిరితే వాహనం దిగి కాలినడకన జనంలోకి వెళ్లారు. 'గురిపెట్టిన మీ రాళ్లను నాకు తాకనీయండి' అంటూ ధైర్యంగా ముందగుడు వేశారు గాంధీజీ. దళితుల్ని గుడుల్లోకి తీసుకొచ్చారు. స్వయంగా చెప్పులు కుట్టారు. కులాన్ని శాస్త్రాలు సమర్థిస్తే, అంటరానితనాన్ని పాటిస్తే వాటిని వ్యతిరేకిస్తానని చెప్పారు. హిందూ మతంలోని అసమాతలను తొలగిం చేందుకు ఎంతగానో కృషి చేశారు ఆయన. జనాన్ని కులం, మతం పేరుతో విభజించాల నుకునే వారికి ఇవి నచ్చకపోవడంలో ఆశ్చర్యమే ముంటుంది. దేశం విడిపోవాలని కోరుకున్న రెండో వ్యక్తి జిన్నా, మొదటి వ్యక్తి ఆరెస్సెస్ సిద్ధాంత కర్త సావర్కర్. గాంధీని చంపింది గాడ్సే. ఆరెస్సెస్ అక్రమ సంతానమే



నాథూరాం గాడ్సే. కానీ మావాడే అని బహిరం గంగా ఒప్పు కోరు. కానీ అంతర్గతంగా గాడ్సేని హీరోగా కొలుస్తారు. దీన్ని ఎట్లా అర్థం చేసుకోవాలో! జనం ఆలోచించాలి. రెండు దేశాల సిద్ధాంతాన్ని ఇటు ఆరెస్సెస్, అటు ముస్లిం లీగ్ తమ స్వార్థ ప్రయోజనాల కోసం ఎత్తుకున్నాయి. ఎంతో మంది ప్రాణాల్ని బలిగొన్నాయి. చివరికి దేశాన్ని విడగొట్టడంలో ప్రధాన పాత్ర పోషించారు. ఉన్మాదులకు మత సామరస్యం, దేశ ప్రజలు కలిసిమెలిసి ఉండాలనే గొప్ప భావనలు బూతులుగా కనిపించాయి. స్వాతంత్ర్యోద్యమంలో చారానా చరిత్రలేని ఆరెస్సెస్, దేశానికి స్వాతంత్ర్యం తీసుకు రావడంలో ప్రముఖ పాత్ర పోషించిన జాతిపితను బలితీసుకుంది.
స్వాతంత్ర్య భారతదేశంలో మతోన్మాదుల చేతిలో హత్యకు గురైన మొట్టమొదటి వ్యక్తి మహాత్మా గాంధీ. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత బ్యాన్ చేయబడ్డ మొట్టమొదటి సంస్థ ఆరెస్సెస్. 'హే..రామ్' అంటూ చివరి శ్వాస విడిచిన గాంధీ ఎట్లా హిందూ ద్రోహి అయ్యాడో మిలియన్ డాలర్ల ప్రశ్న. రాముడి పేరుతో రాజకీయాలు చేసేవాడు రామ భక్తుడిని ఎందుకు చంపాడో నిలదియాలి. అందరివాడుగా ఉంటూ దేశ స్వాతంత్ర్యోద్యమానికి ముఖచిత్రంగా ఉన్న మోహన్దాస్ కరంచంద్ గాంధీ, నడివీధిలో వదిలేయబడ్డ విగ్రహంగా మిగిలిపోవడం బాధాకరం. ఆలోచించాల్సిన సందర్భం....

## షీ టీంను పటిష్ట పరిచి ఆకతాయిల ఆగడాలకు చెక్ పెడతాం

### జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి



**నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:జనవరి 30:**
మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో గురువారం జిల్లా ఎస్పీ డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.యస్.జిల్లా షీ టీం సిబ్బందితో సమీక్షా సమావేశాన్ని నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ.మాట్లాడుతూ మెదక్ జిల్లాలో షీటీమ్స్ తో మహిళలకు, బాలబాలికలకు, విద్యార్థినిలకు,భరోసా కల్పిస్తున్నామని మహిళలపై చిన్నారులపై జరుగు నేరాలు, మూఢ నమ్మకాలు,బాల్య వివాహాలు,మహిళా రక్షణ,షీ టీం ఆవశ్యకతను తెలియ పరచే క్యూ ఆర్ కోడ్ పోస్టర్ల ఉపయోగం మొదలగు విషయాలపై సిబ్బందికి పలు సూచనలు చేయడం జరిగింది, ఆకతాయిల వలన బాలికల కు,మహిళలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వెంటనే 8712657963,6303923823 నంబరుకు ఫోన్ చేసి కానీ,వాట్సాప్ ద్వారా మెసేజ్ చేసి ఫిర్యాదు చేయవచ్చని ఫిర్యాదును అందుకున్న వెంటనే మెదక్ జిల్లా షీ టీం పోలీసులు బృందం బాధిత బాలిక లేదా మహిళలకు అండగా నిలుస్తారని ఎలాంటి వేధింపులకైన గురయ్యే మహిళలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలి,అలాగే షీటీమ్ కంప్లైంట్ క్యూఆర్. కోడ్ ప్రతి ఒక్క బాలిక, మహిళలకి తెలిసి ఉండాలని మహిళలు మౌనం వీడి, నిర్భయంగా ముందుకు రావాలని,మహిళలు వర్క్ ప్లేస్ వేధింపుల నుండి బయటపడాలని అన్నారు.షి టీమ్స్ మహిళల,బాల బాలికల విద్యార్థిని విద్యార్థులకు రక్షణగా నిలుస్తూ సేవలు అందించడం జరుగుతుంది,ఏదైనా ఫోన్ వస్తే వెంటనే సంఘటన స్థలానికి షీ టీం బృందం చేరుకుని గుర్తించిన ప్రదేశంలో నిఘా ఉంచడం జరుగుతుంద ని అన్నారు.షీ టీమ్స్ ఇచ్చే ఫిర్యాదు వివరాలు గోప్యంగా ఉంచబడతాయని అన్నారు.

## జాతిపిత మహాత్మా గాంధీకి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘననివాళులు



**ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి**
మండల కూడలి వద్ద కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ సందర్భంగా మండల అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ అహింసా వాదంతో ఎంతటి కఠిన లక్ష్యాన్నైనా ఛేదించవచ్చని నిరూపించి వలసవాదుల చెరనుండి అఖండ భారతావనికి విముక్తి కలిగించి ప్రపంచానికి నూతన పోరాట ఒరవడిని నేర్పిన జాతిపిత మహాత్మా గాంధీ అని అహింసా, ధర్మం, శాంతియుత పోరాటం ద్వారా హక్కులను సాధించుకోవచ్చనే గొప్ప సందేశాన్ని జాతికి అందించిన మహనీయుడు మహాత్మా గాంధీ అని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఇంద్రసేనారెడ్డి తో పాటు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు శీలం అనిల్ కుమార్ యూత్ మండల అధ్యక్షులు అంబాల శ్రీకాంత్ (బక్కి) డాక్టర్ బొల్లెపోగు రమేష్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాక రమేష్ బత్తిని రవి, నరేందర్, రావుల రమేష్ మాజీ యూత్ మండల అధ్యక్షులు అంబాల స్వామి యూత్ కాంగ్రెస్ సిద్దిపేట జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి మండ సుమన్ గౌడ్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల చైతన్యకుమార్ చల్లూరి వేణు బాబురావు గూడెల్లి నవీన్ కుమార్, వంగ నితిన్, అజయ్,అంబాల జగన్, ప్రభాస్,అంచనాగిరి వెంకటేష్ గోడిశాలప్రదీప్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మెదక్,కరీంనగర్,నిజామాబాద్,ఆదిలాబాద్ ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎన్నికల కమిషన్ ఆఫ్ ఇండియా (ఈసిఐ) ఎన్నికల షెడ్యూల్ విడుదల

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:జనవరి 30:**
ఎమ్మెల్సీ ఎన్నికల కమిషన్ ఆఫ్ ఇండియా(ఈసిఐ), న్యూఢిల్లీ, ద్వారా వీడియో కాన్ఫరెన్స్ లోకరీంనగర్, మెదక్,నిజామాబాద్, అదిలాబాద్ ఉపాధ్యాయ పట్టభద్రుల నియోజకవర్గ శాసనమండలి ఎన్నికల తేదీలను 29-01-2025న ప్రకటించిందని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.గురువారం కలెక్టరేట్ కార్యాలయం నుంచి ఎమ్మెల్సీ ఎన్నికలు షెడ్యూల్ కు సంబంధించి సంబంధిత ఆర్డీవోలు,తహసిల్దార్లు, ఎంపీడీవోలు,మున్సిపల్ కమిషనర్లతో కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నోటిఫికేషన్ 03 ఫిబ్రవరి 2025 న జారీ అవుతుందని నామినేషన్లు సమర్పించడానికి చివరి తేదీ 10 ఫిబ్రవరి,స్క్రుటీన్ 11 ఫిబ్రవరి,నామినేషన్లు ఉపసంహరించుకునేందుకు చివరి తేదీ 13 ఫిబ్రవరి, పోలింగ్ 27 ఫిబ్రవరి 2025 న ఉదయం 8:00 నుండి మధ్యాహ్నం 4:00 గంటల వరకు జరుగనుందన్నారు.
ఓట్ల లెక్కింపు 03 మార్చి 2025న ప్రారంభమవుతుంది అని, ఎన్నికల ప్రక్రియ ను 08 మార్చి 2025లోగా పూర్తి చేయాల్సి ఉంటుందన్నారు.ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ వచ్చినందున మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎంసిసి) తక్షణమే అమలులోకి వస్తుందనిమార్గ దర్శకాలను ఉల్లంఘిస్తే ఎన్నికల నియమాల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.మెదక్ జిల్లాలోని పోలీస్,అన్ని శాఖలకు చెందిన అధికారులు, ప్రజా ప్రతినిధులు,రాజకీయ పార్టీలు ఎన్నికల కమీషన్ యొక్క ఈ ఆదేశాలను గమనించాలని మెదక్ జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ రాహుల్ రాజ్ వెల్లడించారు.ఈ టెలికాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ నగేష్,డి ఆర్ డి ఓ.పి డి.శ్రీనివాసరావు,సంబంధిత ఆర్డీవోలు,తహసిల్దార్లు, ఎంపీడీవోలు పాల్గొన్నారు.

# ఓ మహాత్మా ఈ అసమర్ధ ప్రభుత్వం కళ్లు తెరిపించు

### ఈ దద్దమ్మ కాంగ్రెస్‌కు దారి చూపించు ఈ చేతకాని సర్కారుకు బుద్ధి ప్రసాదించు ఈ అసమర్థ ముఖ్యమంత్రికి జ్ఞానోదయం కలిగించు మెదక్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే.యం.పద్మ దేవేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి

**నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:జనవరి 30:**



మెదక్ పట్టణంలోని రాందాస్ చౌరస్తాలో మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అలాగే ఆయన చిత్రపటానికి తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి కోసం వినతి పత్రాన్ని అందజేసిన మాజీ ఎమ్మెల్యే ఎం పద్మాదేవేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి, మెదక్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ నాయకులు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2023 అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి రావడానికి కాంగ్రెస్ పార్టీ ఎన్నో అలవిగాని హామీలను ఇచ్చి తెలంగాణ ప్రజలను మోసం చేసింది. డిక్లరేషన్ పేరుతో హామీల పేరుతో గ్యారంటీల పేరుతో 420 బూటకపు హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చింది.
జాతిపిత మహాత్మ గాంధీ వర్ధంతి సందర్భంగా మెదక్ జిల్లా కేంద్రంలోని రాందాస్ చౌరస్తాలో ఎమ్మెల్సీ శేరి. సుభాష్ రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు జగపతి కృష్ణారెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్ , పట్టణ పార్టీ కన్వీనర్ మామిళ్ల ఆంజనేయులు నాయకులతో కలసి మహాత్మ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు,పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎమ్మెల్యే కేటీఆర్ పిలుపు మేరకు జనవరి 30 నాటికీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 420 హామీల అమలులో పూర్తిగా విఫ్లమైంది కాబట్టి గాంధీ గారి విగ్రహానికి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం.పద్మదేవేందర్ రెడ్డి,ఎమ్మెల్సీ శేరి.సుభాష్ రెడ్డి మాట్లాడుతూఓమహాత్మాగాంధీ మీ అడుగుజాడల్లో స్వరాష్ట్రాన్ని సాధించి,మీ ఆశయాలే స్ఫూర్తిగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో తెలంగాణను ప్రగతిపథంలో నడిపించాం. సబ్బండ వర్ణాల సంక్షేమమే లక్ష్యంగా ఎన్నో విప్లవాత్మక పథకాలకు శ్రీకారం చుట్టాం. తెలంగాణ రాష్ట్ర ముఖ చిత్రాన్ని,తెలంగాణ ప్రజల బతుకు చిత్రాన్ని సమూలంగా, సమున్నతంగా మార్చి దేశంలోనే ఒక ఆదర్శ రాష్ట్రంగా,అగ్రగామి రాష్ట్రంగా తీర్చిదిద్దారు.అయితే అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సరిగ్గా ఈ జనవరి 30 న 420 రోజులు పూర్తిచేసుకుంటోంది. దశాబ్దాలపాటు దగాపడ్డ తెలంగాణ బిడ్డలు మళ్లీ అవే కష్టాలు,అవే కన్నీళ్లలో చిక్కుకుని విలవిలలాడుతున్న వేళ ఈ దద్దమ్మ సర్కారుకు 420 హామీల్లో కొన్నైనా అమలుచేసే తెలివినివ్వాలని మిమ్మల్ని సవినయంగా ప్రార్థిస్తున్నాము.ఈ కార్య క్రమంలో పట్టణ పార్టీ కన్వీనర్ తాజా మాజీ కౌన్సిలర్ మామిళ్ళ ఆంజనేయులు, కో-కన్వీనర్లు కృష్ణ గౌడ్,లింగ రెడ్డి, జుబేర్ అహ్మద్, మున్సిపల్ తాజా మాజీ కౌన్సిలర్లు బీమరి కిషోర్, జయరాజ్,సుంకయ్య,మాజీ కౌన్సిలర్ చంద్రకళ,రబీ దివాకర్,మెదక్, హవేలి ఘనపూర్ మండల పార్టీ అధ్యక్షులు యం.అంజ గౌడ్,సిహెచ్.శ్రీనివాస్ రెడ్డి,నాయకులు ప్రభు రెడ్డి, శ్రీకాంత్,మోచి కిషన్, పాపయ్య,రాజు,శంకర్, చంద్రశేఖర్ గౌడ్,మధు,బట్టి ఉదయ్, సంతోష్,ఫాజిల్, అరుణ్,సాయిలు,సాయ గౌడ్, మోహన్,శ్రీనివాస్ గౌడ్, బాలయ్య,శ్రీధర్ రెడ్డి,కిరణ్, వినయ్,రంజిత్,చాంద్ పాషా, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు

### జిల్లా ఎస్పి.ఉదయ్ కుమార్ రెడ్డి

**నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:జనవరి 30:**



మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా జిల్లా ఎస్.పి డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్,జిల్లా అదనపు ఎస్.పి.అడ్మిన్ ఎస్.మహేందర్,పోలీస్ అధికారులు, సిబ్బంది మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళుల ర్పించడం జరిగింది. అనంతరం భారత స్వతంత్ర పోరాటంలో ప్రాణాలర్పించిన మహనీయుల అమరవీరులు త్యాగాలను స్మరిస్తూ వారి ఆత్మశాంతి గురించి తేదీ 30-01-2025 ఉదయం 11:00 గంటలకు జిల్లా పోలీస్ కార్యాలయంలో అలాగే జిల్లా పోలీస్ స్టేషన్ల లో రెండు నిమిషాలు మౌనం పాటించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్.పి.డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్. మాట్లాడుతూ సత్యం,అహింస సిద్ధాంతాలు అనే శాంతి మంత్రంతో దేశానికి స్వాతంత్ర ఫలాలు అందించిన మహాత్మాగాంధీ ప్రతి ఒక్కరికి ఆదర్శమని అన్నారు. స్వతంత్ర ఉద్యమంలో ఆయుధం లేకుండా పోరాటం చేసిన సమరయోధుడు గాంధీ అని కొనియాడారు.నేటి మన ఈ స్వతంత్రం మహా వీరుల అసమాన త్యాగఫలం అని దేశ స్వతంత్రం కొరకు త్యాగాలు చేసిన ఎందరో అమర వీరులకు మన%శీ% ఎల్లవేళలా ఋణపడి ఉండాలని,ప్రతి ఒక్కరూ శ్రమించడమూ,సేవా దృక్పథమూ మన జీవితంలో ప్రధానాంశాలుగా కావాలని ఈ సందర్భంగా అన్నారు.ఈ కార్యక్రమం లో జిల్లా అదనపు ఎస్.పి.అడ్మిన్ఎస్.మహేందర్, ఏ.ఆర్.డి.ఎస్.పి.రంగా నాయక్,ఎస్.బి.సి.ఐ.సందీప్ రెడ్డి, డి.సి.ఆర్.బి.సి.ఐ. మధుసూదన్ గౌడ్,అడ్మిన్ ఆర్.ఐ.శైలేందర్,డిపిఓ సిబ్బంది,పోలీస్ అధికారులు, సిబ్బందిపాల్గొన్నారు.

**భీమదేరుపల్లి మండల్ నీలగిరి వార్త న్యూస్ జనవరి 30:**



హనుమకొండ జిల్లా, భీమదేవరపల్లి మండలం, వంగర గ్రామ యాదవ సంఘం గురువారం రోజున సంఘ సభ్యులు నూతన గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన వంగర గ్రామ అధ్యక్షుడుగా బరిగె రాజయ్య యాదవ్, ఉప అధ్యక్షుడు బత్తిని శ్రీనివాస్ యాదవ్, కార్యదర్శి కాల్వ కుమార్ యాదవ్, కమిటీ సభ్యులుగా మర్రి దేవరాజు యాదవ్, కాల్వ బిక్షపతి యాదవ్, పుట్ట మల్లయ్య యాదవ్, దాడి రాజు యాదవ్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కొత్తగా ఎన్నికైన అధ్యక్షులు మాట్లాడుతూ యాదవ కులస్తులకు ఇలాంటి సమస్యలు వచ్చినా వాటిని పరిష్కరించడానికి ముందు ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యాదవ కులస్తుల గౌరవ సభ్యుడు కాల్వ చందు, మాజీ అధ్యక్షులు, మాజీ కమిటీ సభ్యులు గ్రామ యాదవ కులస్తులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేత

### యువసేన లీలా గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్

**నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:జనవరి 30:**



మెదక్ జిల్లా హవేలీ ఘనపూర్ మండలం స్కూల్ తండాలో గత మూడు రోజుల క్రితం రాములు అనారోగ్యంతో మరణించడం జరిగింది.ఈ విషయం తెలుసుకున్న లీలా గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్ వారి కుటుంబానికి పరామర్శించి 5000 రూపాయలు ఆర్థిక సాయం 25 కిలోల బియ్యం అందజేశారు.ఈకార్యక్రమంలో జి.శ్రీనివాస్ నాయక్.సురేష్ నాయక్,గణేష్ నాయక్.రమేష్ తాండ వాసులు పాల్గొన్నారు. అలాగే మెదక్ పట్టణంలోని గోల్కొండ వీధికి చెందిన ఫోటోగ్రాఫర్ అనిల్ కుమార్ నిజామాబాద్ వద్ద యాక్సిడెంట్ లో చనిపోవడం జరిగిందని విషయం తెలియగానే అతని కుటుంబానికి పరామర్శించి ప్రగాఢ సానుభూతిపరిచి వారికి అండగా నేనుంటానని దీమా వ్యక్తం చేసిన లీలా గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్ వారి కుటుంబ సభ్యులకు 5000 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేను కష్టపడి చదివి డాక్టర్ స్థాయికి ఎదిగానని నాకు తోచిన కాడికి పేద కుటుంబంలో ఆర్థికంగా వెనుకబడిన వారికి సహాయం అందించడం జరుగుతుందని అన్నారు.కుల,మత పార్టీలకు అతీతంగా విభేదాలు లేకుండా నేను సహాయం చేయగలననీ డాక్టర్ మోహన్ నాయక్ అన్నారు. ఈ ఆర్థిక సహాయం అందించినందుకు డాక్టర్ మోహన్ నాయక్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహాలకు వినతిపత్రం

### ఓ మహాత్మా... ఈ అసమర్ధ ప్రభుత్వం కళ్లు తెరిపించు.. ఈ దద్దమ్మ కాంగ్రెస్ కు దారి చూపించు.. ఈ చేతకాని సర్కారుకు బుద్ధి ప్రసాదించు.. ఈ అసమర్ధ ముఖ్యమంత్రికి జ్ఞానోదయం కలిగించు..



**నీలగిరి వార్త ప్రతినిధి జనవరి 30:**
ఓ మహాత్మా మీ అడుగుజాడల్లో స్వరాష్ట్రాన్ని సాధించి, మీ ఆశయాలే స్ఫూర్తిగా బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో తెలంగాణను ప్రగతిపథంలో నడిపించాం సబ్బండ వర్ణాల సంక్షేమమే లక్ష్యంగా ఎన్నో విప్లవాత్మక పథకాలకు శ్రీకారం చుట్టాం తెలంగాణ రాష్ట్ర ముఖచిత్రాన్ని తెలంగాణ ప్రజల బతుకు చిత్రాన్ని సమూలంగా సమున్నతంగా మార్చి దేశంలోనే ఒక ఆదర్శ రాష్ట్రంగా అగ్రగామి రాష్ట్రంగా తీర్చిదిద్దాం అయితే అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సరిగ్గా ఈ జనవరి 30న 420 రోజులు పూర్తిచేసుకుంటోంది మోసపూరిత వాగ్దానాలతో ముఖ్యమంత్రి అయిన రేవంత్ రెడ్డి ప్రతినిత్యం ప్రజలను వంచిస్తూనే ఉన్నారు ఎన్నికల్లో పంచిన గ్యారెంటీ కార్డుకు ఇచ్చిన 420 హామీలను పాతరేసి అటెన్షన్ డైవర్షన్ డ్రామాలతో కాలం వెళ్లదీస్తున్నారు దేశానికి వెన్నుముక అయిన రైతుకు తెలంగాణలోని రేవంత్ సర్కారు వరుస వెన్నుపోట్లు పొడుస్తోంది. రైతు భరోసా కింద 15 వేలు ఇస్తామని నమ్మబలికి ఏడాదిపాటు ఊరించిఊరించి చివరికి 6 వేలే ఇస్తామని ఉసూరుమనిపించింది చివరికి వానాకాలం పెట్టుబడి సాయం ఎగ్గొట్టి రైతులను మళ్లీ అప్పుల పాలు చేసింది ఎరువులు, విత్తనాల కోసం మళ్లీ క్యూలైన్లు వేళాపాళా లేని కరెంట్ కోతలు, వరికి 500 బోనస్ పేరిట బోగస్ మాటలు, ఇవన్నీ కపట కాంగ్రెస్ పాలనలో రైతన్నకు ఈ 420 రోజుల్లో ఎదురైన చేదు అనుభవాలు ఓవైపు రుణమాఫీ మోసం మరోవైపు పెట్టుబడి భారం తట్టుకోలేక ఇప్పటికే 410 మందికి పైగా రైతుల బలవన్మరణాలకు కారణమైంది ఈ కాంగ్రెస్ సర్కారు మరోవైపు నేతన్నలకిచ్చిన హామీలను కూడా తుంగలో తొక్కడంతో చేనేత బతుకులు చితికిపోతున్నాయి మహిళలకు ప్రతినెలా రూ 2500 ఇస్తామని కల్యాణలక్ష్మితోపాటు తులం బంగారం అందిస్తామని మోసం చేయడంతో ఆడబిడ్డలు రగిలిపోతున్నారు వృద్ధులు, వితంతువుల పింఛన్లు 4 వేలకు పెంచుతామని నమ్మబలికి ఏడాదైనా ఉలుకూ పలుకూ లేని సర్కారు తీరుపై ప్రజలు దుమ్మెత్తిపోస్తున్నారు యువతకు 2 లక్షల ఉద్యోగాల హామీని, జాబ్ క్యాలెండర్ వాగ్దానాన్ని మొత్తంగా ముఖ్యమంత్రి గంగలో కలిపేశారు చివరికి బీఆర్ఎస్ ప్రభుత్వం నింపిన ఉద్యోగాలను తన జేబులో వేసుకునే నీచ రాజకీయాలకు తెరతీశారు యువత భవితను అంధకారంలోకి నెట్టి క్షమించలేని పాపాన్ని మూటగట్టుకున్నారు 420 హామీల్లో ఒక్కటంటే ఒక్క వాగ్దానాన్ని కూడా 420 రోజులైనా సరిగా అమలుచేయని ఈ కాంగ్రెస్ సర్కారు మోసాలు రోజురోజుకూ మితిమీరిపోతున్నాయి గల్లీలో ఉండే కాంగ్రెస్ నేతలే కాదు ఢిల్లీ నుంచి వచ్చిన నకిలీ గాంధీలు కూడా గాలిమాటలు చెప్పి తెలంగాణ ప్రజలకు తీరని ద్రోహం చేశారు గాలిమోటర్లో వచ్చి గ్యారెంటీ కార్డు పేరిట, డిక్లరేషన్ల పేరిట దగా చేశారు అడ్డదారుల్లో అధికారం చేజిక్కించుకున్న తరువాత ఇప్పటివరకు ఆ నకిలీ గాంధీలు తెలంగాణ వైపు కనీసం కూడా కన్నెత్తి చూడలేదు ఓవైపు రైతులను, మరోవైపు మహిళలను, ఇంకోవైపు వృద్ధులు, వికలాంగులను, 2 లక్షల ఉద్యోగాలిస్తామని యువతను, ఇలా ప్రతి వర్గాన్ని నయవంచనకు గురిచేసిన ఈ కాంగ్రెస్ సర్కారుకు ఇప్పటికైనా కళ్లు తెరిపించాలని మిమ్మల్ని సవినయంగా కోరుకుంటున్నాము నమ్మి ఓటేసిన పాపానికి గొంతుకోసిన ఈ అసమర్థ సీఎంకు ఇప్పటికైనా మంచి బుద్ధి ప్రసాదించాలని వేడుకుంటున్నాము. దశాబ్దాలపాటు దగాపడ్డ తెలంగాణ బిడ్డలు మళ్లీ అవే కష్టాలు, అవే కన్నీళ్లలో చిక్కుకుని విలవిలలాడుతున్న వేళ ఈ దద్దమ్మ సర్కారుకు 420 హామీల్లో కొన్నైనా అమలుచేసే తెలివినివ్వాలని మిమ్మల్ని సవినయంగా ప్రార్థిస్తున్నాము.

## అర్హులైన వారికి ముఖ్యమంత్రి సహాయనిది చెక్కు అందజేత



### మంత్రి పొన్నం ఆదేశాల మేరకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందించిన ఎర్రోళ్ల శ్రవణ్ ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ కష్టాల్లో ఉన్న నిరుపేదలకు సహాయం.

**ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి జనవరి 30**

హన్మకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం కోతులనడుమ గ్రామంలో మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ఆదేశాల మేరకు శ్రీపతి అనిత భర్త రవీందర్ గౌడ్ కి సీఎం రిలీఫ్ ఫండ్ 47500 రూపాయల చెక్కును కాంగ్రెస్ గ్రామా శాఖ అధ్యక్షుడు ఎర్రోళ్ల శ్రవణ్ కుమార్ వారికి అందజేయడం జరిగింది అనంతరం శ్రావణ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ కష్టాల్లో ఉన్న నిరుపేదలకు సహాయం చేయడానికి ఉద్దేశించబడిందని గత ప్రభుత్వము ఈ చెక్కులను సరైన సమయంలో అందించలేకపోయింది కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ప్రతి పేదవారికి చెక్కులు అందించి ఆర్థికసహాయం రూపంలో పెద వారి ఇంటికి తోడుగా నిలుస్తుంది అన్నారు.ఆర్థికంగా లేని కుటుంబాలకు డబ్బుతో ముడిపడిన సమస్య ఏదైనా పెద్దదే ఇక, అది కుటుంబ సభ్యుల అనారోగ్యానికి సంబంధించినదైతే వారి వ్యధకు అంతే ఉండదు దీర్ఘకాలిక రోగాలు కావొచ్చు ఊహించకుండా వచ్చి పడే జబ్బులు కావొచ్చు ఇంటిని ఒంటిని గుల్లచేసి పారేస్తాయి చివరకు అప్పులపాలు చేస్తాయి ఇలాంటి వారికోసం తెలుగు రాష్ట్రాల్లో ఆరోగ్యశ్రీ వంటి పథకాలు ఉన్నప్పటికీ కొన్ని జబ్బులను ఈ పథకంలో చేర్చలేదు దీంతో అనివార్యంగా డబ్బు ఖర్చు చేసుకొని వైద్యం పొందాల్సి ఉంటుంది అప్పులు కుప్పలైనా ప్రాణం ముఖ్యం కాబట్టి అందినకాడ తెచ్చి వైద్యం చేయిస్తారు ఇలాంటి పరిస్థితుల్లో ఉన్నవారికి ఆఖరి ఆశాదీపం ఏదైనా ఉందంటే అది ముఖ్యమంత్రి సహాయ నిధి వైద్యం కోసం చేసిన ఖర్చును పరిశీలించి ఆ దరఖాస్తుకు అర్హత ఉందని భావిస్తే తగిన మొత్తాన్ని ప్రభుత్వం విడుదల చేస్తుందన్నారు కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన శ్రీపతి అనిత,రవీందర్ గౌడ్ ఈ కార్యక్రమంలో భాగంగా హుస్నాబాద్ నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి చైతన్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీపతి మొగిలి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఎర్రోళ్లశ్రావణ్ కుమార్,ఎర్రోళ్ల చిరంజీవి, రాజేష్. సురేష్, పల్లె రాకేష్ మాట్ల రాజయ్య, మల్లికార్జున్, రాజ్ కుమార్ పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ కార్పొరేటర్ల అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండించిన బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



కూకట్ పల్లి జనవరి 30 నీలగిరి వార్త

జిహెచ్ఎంసి పాలకమండలి సమావేశంలో హైదరాబాద్ నగరాన్ని పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని ఎండగట్టినందుకు కార్పొరేటర్లను అరెస్టు చేయడం దుర్మార్గం అని బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత హైదరాబాద్ నగరానికి నిధులు ఇవ్వడం లేదని కోటి మంది నగర ప్రజల తరపున ప్రశ్నిస్తే బయటకు గెంటేస్తారా అని ఆయన ప్రశ్నించారు.గత సంవత్సరం కేటాయించిన బడ్జెట్ నిధులను కనీసం ఖర్చు చేయకుండా, మరోసారి అవే కాగితాలపై అంకెలు మార్చి గొప్పలు చెప్పుకునే కాంగ్రెస్ మోసాన్ని అడ్డుకున్నందుకు మా ప్రజాప్రతినిధుల గొంతు నొక్కుతారా అని ఆయన అన్నారు.పారిశుద్ధ్యం, తాగునీరు, విద్యుత్ సరఫరా వంటి కనీస ప్రజా సౌకర్యాలను కూడా సరిగ్గా నిర్వహించలేని జిహెచ్ఎంసి అసమర్థ తీరును ప్రశ్నిస్తే ఈ ప్రభుత్వం జీర్ణించుకోలేకపోతోంది అని ఆయన అన్నారు.హైదరాబాద్ నగర ప్రజల సమగ్ర అభివృద్ధి కోసం గత ప్రభుత్వం ప్రారంభించిన అన్ని అభివృద్ధి కార్యక్రమాలను వెంటనే పూర్తి చేయాలి.అనిఅప్పటివరకు ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని, పురపాలక శాఖకు బాధ్యత వహిస్తున్న ముఖ్యమంత్రిని నిలదీస్తూనే ఉంటాం అన్నారు.అరెస్టు చేసిన కార్పొరేటర్లను, పార్టీ నేతలను వెంటనే విడుదల చేయాలి ఆని.ఇచ్చిన హామీలను అమలు చేయకుండా, అరెస్టుల పేరుతో ప్రజాప్రతినిధులను అణగదొక్కాలని చూస్తే, ప్రజాక్షేత్రంలో గుణపాఠం తప్పదని మా పార్టీ తరఫున ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం అని బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హెచ్చరించారు.

# అమీర్ పేట్ కృష్ణానగర్‌లో ఎక్సైజ్ శాఖ అధికారుల మెరుపు దాడి



కూకట్ పల్లి జనవరి 30 నీలగిరి వార్త

అమీర్ పేట్ కృష్ణానగర్ ప్రాంతంలో ఎక్సైజ్ శాఖ అధికారులకు కల్తీ మద్యం విక్రయిస్తున్నట్లు సమాచారం అందడంతో కృష్ణానగర్ ప్రాంతంలో ఎక్సైజ్ శాఖ అధికారులు మెరుపు దాడి నిర్వహించారు ఈ క్రమంలో ఒక ఇంటి నుండి 8 లక్షల విలువ చేసే కల్తీ మద్యం స్వాధీనం చేసుకున్నారు. కల్తీ మద్యం తయారుచేసి విక్రయిస్తున్న ఐదుగురు నిందితులను పోలీసులు అరెస్టు చేశారు వారి నుండి 8 లక్షల విలువ చేసే కల్తీ మద్యం తో పాటు ముడి సరుకును స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా పోలీసులు మీడియాతో మాట్లాడుతూ కూకట్ పల్లి అమీర్ పేట్ కృష్ణానగర్ ఎర్రగడ్డ మూసాపేట్ ప్రాంతాలలో కూడా కల్తీ మద్యం తయారు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని త్వరలోనే వారిని కూడా పట్టుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

# ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన పథకంని సద్వినియోగం చేసుకోండి

## బీజేవైఎం యువ నాయకులు పత్తేపురం మణికంఠరెడ్డి

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి



ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన పథకం నీ సద్వినియోగం చేసుకోవాలని బీజేవైఎం యువ నాయకులు పత్తేపురం మణికంఠరెడ్డి సూచించారు.ఇది కుల వృత్తికి సంబంధించిన వాళ్ళు అర్హులు మంగల,చాకలి, కుమ్మరి, వడ్ల, కమ్మరి,వడ్డే,చెప్పులు కుట్టే వాళ్ళు,గంపలు అల్లేవాళ్ళు,తాపీ మేస్త్రి ( తాపీ మేస్త్రి కింద ఎవరైనా సరే పెట్టుకోవచ్చు) తాపీ మేస్త్రి పని చేసే వాళ్ళు. కులాలకు చెందిన వారు. దరఖాస్తు చేసుకుని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కావాల్సిన పత్రాలు ఆధార్ కార్డు, పాన్ కార్డు,అకౌంట్ బుక్ మొబైల్ నెంబర్ కి లింక్ ఉండాలి.దరఖాస్తు చేసుకున్న వెంటనే మీకు 5 నుంచి 7 రోజుల వరకు శిక్షణ ఇచ్చి బ్యాంక్ ద్వారా ఒక లక్ష రూపాయలు లోన్ ఇస్తారు. కేంద్ర ప్రభుత్వం నీరు పేదల కోసం ఏర్పాటు చేసిన ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# ఘనంగా జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలు

## పూలమాలలు వేసి నివాళులు అర్పించిన తాజా మాజీ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్

నీలగిరి వార్త, సూర్యాపేట:-



జాతిపిత మహాత్మా గాంధీ శాంతి, సత్యాగ్రహం పద్ధతులలో దేశ ప్రజలను ఏకంచేసి స్వాతంత్ర్య పోరాటాన్ని నడిపించి, దేశానికి స్వాతంత్ర్యం తీసుకుని వచ్చారని తాజా మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్ అన్నారు. మాజీ మంత్రి, సూర్యాపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఆదేశాలతో మహాత్మాగాంధీ 77 వ వర్ధంతి సందర్భంగా ఎంజి రోడ్ లోని జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి కక్కిరేణి శ్రీనివాస్ తో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కక్కిరేణి శ్రీనివాస్ మాట్లాడుతూ అహింసను ఆయుధంగా చేసుకుని దేశప్రజలలో చైతన్యం నింపి మహాత్మా గాంధీ బ్రిటిష్ పాలకుల నుండి దేశానికి స్వాతంత్ర్యం తీసుకుని వచ్చారని, ఎటువంటి మీడియా లేని రోజుల్లో రేడియో ను ప్రచార మాధ్యమంగా చేసుకున్నారని అన్నారు. గాంధిజి భోదించిన సత్యం, ధర్మం, గ్రామ స్వరాజ్యం నేటి తరానికి ఆదర్శం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కుమ్మరికుంట్ల వేణుగోపాల్, చివ్వెంల మండల పార్టీ అధ్య ధరావత్ వీరన్న నాయక్, తాజా మాజీ కౌన్సిలర్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్, బచ్చలకూరి శ్రీనివాస్, నాగుల వాసు, ఇఫ్రార్ అహ్మద్, కుందమళ్ల శేఖర్, రాంరెడ్డి, చంద్రారెడ్డి, దామోదర్ రెడ్డి, కొరివి వెంకన్న, ఆలేటి మాణిక్యం, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన బీసీ నాయకులు

శేరిలింగంపల్లి నీలగిరి వార్త



శేరిలింగంపల్లి బిసి ఐక్యవేదిక కార్యాలయం ముందు మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర బిసి ఐక్యవేదిక
అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ శ్రీనివాస్ యాదవ్ రమేష్ యాదవ్ రవి ఆర్కే రాము బీసీ నాయకులు అభిమానులు పాల్గొని ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా బేరి రామచందర్ యాదవ్ తన సందేశంలో దేశం కోసం మహాత్మా గాంధీ ప్రాణాలర్పించారని స్వాతంత్ర ఉద్యమం అహింసా సిద్ధాంతం నమ్మి ఉద్యమాలు చేయటం పోరాటాలు చేయటం ఉప్పు సత్యాగ్రహం ఈలాంటి ఎన్నో పోరాటాలువిప్లవ రూపంలో ఉద్యమించడం పోరాటం చేయడం ప్రపంచంలోనే గొప్ప స్థానం మిగిలించారు. భారత స్వాతంత్ర ఉద్యమంలో ప్రముఖ పాత్ర వహించి పండిత్ జవహర్లాల్ నెహ్రూ సర్దార్ వల్లభాయ్ పటేల్ రాజగోపాల్ చారి పండిత్ గోవింద వల్లప్పంత రాజేంద్రప్రసాద్ గోకులే తో సహా అహింసాహితంగా ఉద్యమం చేసి నిరాహార దీక్షలు చేసి భారతదేశానికి స్వాతంత్రం సంపాదించి పెట్టారు. సుభాష్ చంద్రబోస్ మిజోరాం లో మొట్ట మొదట భారతదేశ స్వాతంత్ర జెండా ఎగురవేసినందుకు సంతోషించి నిండుగా మద్దతు తెలిపారు భగత్ సింగ్ రాజ్ గురు చంద్రశేఖర్ ఆజాద్ ఎంతో మంది దేశం కోసం ప్రాణాలు అర్పించి స్వాతంత్రం సాధించడం జరిగింది. మహాత్మా గాంధీ అందరి సహకారంతో సాధించిన మన భారత స్వాతంత్రాన్ని మనము అనుభవిస్తున్నాం. గాంధీజీ కలలు కన్నా గ్రామీణ భారతం ఇప్పటికి పేదరికంలోనే మగ్గుతుంది గ్రామీణ చిన్న కారు రైతులు నిరుపేదలు కూలీలు ఆత్మహత్యలు ఆకలి చావుల గురి అవుతున్నారు గ్రామాలు బాగుపడుతవి.... దేశం బాగు పడుతుంది.... అని ఆనాడు గాంధీ ఉద్భోదించారు. గాంధీ బ్రతికి ఉంటే ఈ అవినీతిపర రాజ్యంలో పేదరికంలో ఉన్న రాజ్యాన్ని చూసి బాధపడేవారు. ముఖ్యంగా పట్టణీకరణ గ్రామాల నుండి పేదల వలసలు విపరీతంగా పెరిగినందున పట్టణాలు కిక్కిరిసి మురికి కూపాలుగా పట్టణాలవుతుంటే
గ్రామాలు మాత్రం బోసిపోయి..... పల్లె కన్నీరు పెడుతుందో కనిపించని కుట్రల
.... గ్రామీణ పేద జనాలు బాధపడుతున్నారు. ధనస్వామ్యమే ప్రజాస్వామ్యాన్ని ఖూనిచేస్తుంది ఆర్థికంగా అఃతరాలు పెరిగిపోతున్నాయి నక్సలిజం, దొంగతనాలు మోసాలు దోపిడీలు చైన్ స్నాచింగ్ బాధాకరంగా ఉంది. మనకు స్వర్ణ యుగం రాకపోయినా కనీసం ఉపాధి ద్వారా అన్నం వస్త్రం ఉండటానికి ఇల్లు 75 సంవత్సరాల్లో కూడా పాలకులు చేయలేకపోయారు పేదరికనికి మూలం జనాభా పెరుగుదల విద్య లేకపోవడం. 14 సంవత్సరాల వరకు ఉచిత విద్య అందించాలని రాజ్యాంగం నిర్దేశిస్తున్నది ఉచిత విద్య ఉచిత వైద్యం ఉపాధి 142 కోట్ల జనానికి చేతినిండా పని కడుపునిండా అన్నం పెట్టిన రోజునే భారతదేశం అభివృద్ధి చెందినట్లు అని బేరి రాంచందర్ యాదవ్ పేర్కొనడం జరిగింది. మహాత్మా గాంధీ అమర జై గ్రామీణ భారత్ స్వతంత్ర భారత్ కి జై అని నినాదాలు గాంధీ మహాత్ముని తలుచుకుంటూ వర్ధంతి కార్యక్రమం యోగా గురువు గారెల వెంకటేష్ ముదిరాజ్, కే నరసింహ యాదవ్, రవి నాయక్, రాయుడు, జయ రెడ్డి, చిట్టెమ్మలాల్ రెడ్డి, యూత్ ప్రెసిడెంట్ భువన్ డీజే, నాగరాజు, అశోక్, వేలు, కృష్ణ, జస్వంత్, రాజు, ఆర్కే సాయన్న వందన మర్పణతో ముగిసింది.

# మహత్మ గాంధీజీ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

## ..బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్

శేరిలింగంపల్లి నీలగిరి వార్త



జాతిపిత,మహనీయులు మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా మియాపూర్ డివిజన్ పరిధిలోని మాక్తా మహబూబ్ పేట్ లోని మహాత్మాగాంధీ విగ్రహానికి మియాపూర్ డివిజన్ నాయకులతో కలిసి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అహింస, శాంతియుత పోరాటం ద్వారా మన హక్కులను పొందగలం అనే మార్గం చూపిన మహనీయుడని, మానవాళిని అత్యధికంగా ప్రభావితం చేసిన గొప్ప వ్యక్తుల్లో మహాత్మాగాంధీజీ ఒకరని, ఆయన మనకు అహింస, సత్యాగ్రహం అనే పదునైన ఆయుధాలను పరిచయం చేసి, వాటిని వాడటానికి కూడా ఎంతో ధైర్యం కావాలని నిరూపించిన గొప్ప వ్యక్తి అని అన్నారు, మహాత్మాగాంధీ ఆశయాలు, జీవన విధానం ప్రతి ఒక్కరికి ఆదర్శం అవ్వాలని, అట్టడగు వర్గాల వారికి అన్ని విధాలుగా న్యాయం చేయాలని కోరుకున్నారని, గ్రామ స్వరాజ్యం వస్తేనే దేశం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని ఆలోచించిన మహనీయుడని కొనియాడారు, ఈ కార్యక్రమంలో రాఘవేంద్రరావు, నాగుల్ గౌడ్,లక్ష్మణ్ ముదిరాజ్ గణేష్ ముదిరాజ్, రాజేష్ గౌడ్, శ్రీనివాస్, రామకృష్ణారెడ్డి,శివరాం, వినోద్ యాదవ్, సురేష్ ముదిరాజ్, మాన్యం, రాము, శివారెడ్డి, ప్రభాకర్ ,మొదలగు వారు పాల్గొన్నారు.

# హయత్ నగర్ కోర్టు డైరీ అండ్ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన లా సెక్రటరీ రెండ్ల తిరుపతి

హయత్ నగర్ నీలగిరి వార్త (జనవరి 30):



హయత్ నగర్ కోర్టు ఏర్పాటైన 20 ఏండ్ల తర్వాత మొట్ట మొదటి సారిగా హయత్ నగర్ కోర్టు కు డైరీ మరియు క్యాలెండర్ ను బొడ్డు బిక్షపతి గౌడ్ అధ్యక్షులు హయత్ నగర్ కోర్టు, టీపీసీసీ లీగల్ సెల్ చైర్మన్ రంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో తీసుకొని రాగ తెలంగాణ లా సెక్రటరీ రెండ్ల తిరుపతి చేతుల మీదిగా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా లా సెక్రటరీ మాట్లాడుతూ తన చేతుల మీదుగా మొట్ట మొదటి సారిగా హయత్నగర్ కోర్టు డైరీ మరియు క్యాలెండర్ ఆవిష్కరించడం ఆనందించిందగిన పరిణామని, అతి త్వరలో హయత్నగర్ కోర్టు కు జడ్జిలను నియమించడం జరుగుతుందని తెలిపారు, అదే విధంగా ఇప్పుడున్న 4 కోర్టు లు కాకుండా అదనపు కోర్టు లు కూడా వచ్చే అవకాశం ఉందని తెల్పినారు. ఈ సందర్భంగా బొడ్డు బిక్షపతి గౌడ్ మాట్లాడుతూ గతంలో కొంత మంది న్యాయవాదులు వారి స్వార్థం కొసం హయత్ నగర్ కోర్టు లో ఎలాంటి అభివృద్ధికి నోచుకోకుండా పని చేయడం వలన ఇన్ని సంవత్సరాల నుండి హయత్నగర్ కోర్టు కు డైరీ గాని, క్యాలెండర్ గాని, బార్ అసోసియేషన్ గాని రాలేదని ఇప్పటి నుండి ఫౌండర్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అభివృద్ధి జరుగుతుంది అని తెల్పినారు. ఈ కార్యక్రమం లో హయత్నగర్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నందుటి సంతోష్ కుమార్ గౌడ్, సహాయ కార్యదర్శి బండి నరేష్, గ్రంథాలయ కార్యదర్శి మేకల సతీష్ పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీకి నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు



కూకట్ పల్లి జనవరి 30 నీలగిరి వార్త

పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో భారత జాతిపిత మహాత్మాగాంధీ గారి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ పరకాల పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ మంద నాగరాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కాంగ్రెస్ పార్టీ పరకాల మండల అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డితో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు ఘనంగా పూలమాలలు వేసి నివాళులు అర్పించారు . ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పరకాల మండల అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ అహింస, సత్యాగ్రహం అనే ఆయుధంతో స్వాతంత్ర సంగ్రామాన్ని ముందుకు నడిపించిన భారత జాతిపిత మహాత్మా గాంధీ గారు అని ఈరోజు ఆయన వర్ధంతి జరుపుకోవడం దివ్యస్మృతికి నివాళులు అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాడి ప్రతాపరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఈర్ల చిన్ని,, ఏఎంసి డైరెక్టర్ దాసరి బిక్షపతి, పరకాల ఎస్సీ విభాగం అధ్యక్షులు బొమ్మ కంటి చంద్రమౌళి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుడేల్లి సదన్ కుమార్ ,దావు పరమేశ్వర్, బొచ్చు మోహన్, మడికొండ చెంగల్ రావు, మైనార్టీ సెల్ మాజీ పట్టణ అధ్యక్షులు ఎండి అలీ,యూత్ నాయకులు మచ్చ సుమన్ మంద శివశంకర్ మంద వెంకటేష్ పట్టణ కాంగ్రెస్ నాయకులు సుంకరి దిలీప్, సాధు రోహిత్, జిల్లెల్ల అనిల్ బొచ్చు క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బాలానగర్‌లో గుర్తుతెలియని వ్యక్తి దారుణ హత్య



కూకట్ పల్లి జనవరి 30 నీలగిరి వార్త

బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జింకలవాడ నాలా పక్కన ఓ గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం ఉన్నట్లు పోలీసులకు సమాచారం రావడంతో సంఘటన స్థలానికి చేరుకున్న బాలనగర్ పోలీసులు తలపై బలమైన గాయం రక్తపు మరకలు ఉన్నట్లు పోలీసులు ప్రాథమిక దర్యాప్తులో గుర్తించారు వేరొక చోట ఆ వ్యక్తిని హత్య చేసి బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో పడేసినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు గురువారం ఉదయం సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు వివరాలు సేకరించారు. మృతుడి వయసు 35 నుండి 40 సంవత్సరాల మధ్య ఉంటుందని బాలానగర్ పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు బాలానగర్ సిఐ నరసింహారాజ్ తెలిపారు.

# అమీర్ పేట్ కృష్ణానగర్‌లో ఎక్సైజ్ శాఖ అధికారుల మెరుపు దాడి



కూకట్ పల్లి జనవరి 30 నీలగిరి వార్త

అమీర్ పేట్ కృష్ణానగర్ ప్రాంతంలో ఎక్సైజ్ శాఖ అధికారులకు కల్తీ మద్యం విక్రయిస్తున్నట్లు సమాచారం అందడంతో కృష్ణానగర్ ప్రాంతంలో ఎక్సైజ్ శాఖ అధికారులు మెరుపు దాడి నిర్వహించారు ఈ క్రమంలో ఒక ఇంటి నుండి 8 లక్షల విలువ చేసే కల్తీ మద్యం స్వాధీనం చేసుకున్నారు. కల్తీ మద్యం తయారుచేసి విక్రయిస్తున్న ఐదుగురు నిందితులను పోలీసులు అరెస్టు చేశారు వారి నుండి 8 లక్షల విలువ చేసే కల్తీ మద్యం తో పాటు ముడి సరుకును స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా పోలీసులు మీడియాతో మాట్లాడుతూ కూకట్ పల్లి అమీర్ పేట్ కృష్ణానగర్ ఎర్రగడ్డ మూసాపేట్ ప్రాంతాలలో కూడా కల్తీ మద్యం తయారు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని త్వరలోనే వారిని కూడా పట్టుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

# హిమాచల్ ప్రదేశ్ సీఎంతో తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క భేటీ..



కూకట్ పల్లి జనవరి 30 నీలగిరి వార్త

హిమాచల్ ప్రదేశ్‌లో తెలంగాణ ప్రభుత్వం హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టులు చేపట్టబోతుంది. హిమాచల్ ప్రదేశ్ ప్రభుత్వం బూట్ బిల్ట్ ఓన్ ఆపరేట్ ట్రాన్స్‌ఫర్, విధానంలో 22 హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టులు చేపట్టబోతుంది.
ఇందులో భాగంగా తెలంగాణ ప్రభుత్వం 100 మెగావాట్లకు పైగా కెపాసిటీ గల ప్రాజెక్టులు చేపడుతుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. గురువారం ఢిల్లీలో హిమాచల్ సీఎం సుఖ్విందర్ సింగ్ సుఖుతో భట్టి విక్రమార్క భేటీ అయ్యారు.400 మెగావాట్ల సెలి, 120 మెగావాట్ల మియర్ ప్రాజెక్టు లపై ఆసక్తి చూపుతోందని.. వీటిని చేపట్టేందుకు ఎంవోయూ సిద్ధం చేయాలని కోరారు. దానిని పరిశీలించి వీలైనంత త్వరగా ఒప్పందం చేసుకునేలా తాను చర్యలు చేపడుతానని భట్టి హామీ ఇచ్చారు.

# బడ్జెట్ సమావేశాలు బిఆర్ఎస్ అడ్డుకోవడం సరికాదు.. పొన్నం ప్రభాకర్..

కూకట్ పల్లి జనవరి 30 నీలగిరి వార్త



జిహెచ్ఎంసి బడ్జెట్ సమావేశాలు జరుగుతుంటే వాటిని బిఆర్ఎస్ పార్టీ అడ్డుకోవడం రాజ్యాం గాన్ని అపహాస్యం చేయడమేనని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. జిహెచ్ఎంసి బడ్జెట్ హైదరాబాద్ అభివృద్ధికి సంబంధించిన అంశం అని హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ కాపాడడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజాపాలన ప్రభుత్వం శ్రద్ధతో అకుంఠిత దీక్షతో పనిచేస్తుందన్నారు అవిశ్వాసం పెట్టుకునే హక్కు అందరికి ఉందని అవిశ్వాసం ఎదుర్కోవడానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా సిద్ధంగా ఉందని పొన్నం ప్రభాకర్ అన్నారు. అంతేకానీ బడ్జెట్ సమావేశాలను అడ్డుకోవడం బి ఆర్ ఎస్ పార్టీ మూర[illegible]త్వానికి నిర్వచనం అని పొన్నం ప్రభాకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# మాజీ మంత్రి జగదీష్ రెడ్డికి ఘన స్వాగతం పలికిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు

### దేవరకొండ ఖిల్లా పై గులాబీ జెండా ఎగరడం ఖాయం



దేవరకొండ నీలగిరి వార్త

కాంగ్రెస్ పార్టీ 420 రోజులు 420 హామీలు ఇచ్చి ప్రజలను మోసపుచ్చారని నిరసన కార్యక్రమంలో భాగంగా సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే గురువారం దేవరకొండకు చేరుకొని గాంధీ విగ్రహానికి వినతి పత్రాలు అందించారు. అనంతరం స్థానిక శ్రీ కన్యకా పరమేశ్వరి దేవాలయానికి విచ్చేసిన మాజీ మంత్రి జగదీష్ రెడ్డిని దేవాలయ ప్రధాన అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నీల రవికుమార్ నేతృత్వంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.మాజీ మంత్రి మాజీ ఎమ్మెల్యేతో కలిసి నీల రవికుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న నియంతృత్వ పాలనలో కాంగ్రెస్ పార్టీని స్థానిక సంస్థ ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడిస్తారని దేవరకొండ ఖిల్లా దుర్గం పై గులాబీ జెండా ఎగరం ఖాయమని తెలిపారు.

# బి.ఆర్.ఎస్. పార్టీ ఆధ్వర్యంలో మాత్మ గాంధీ 77 వ వర్ధంతి

మునగాల ప్రతినిధి నీలగిరి వార్త జనవరి 30



మునగాల:మండలకేంద్రములో బి.ఆర్ఎస్ పార్టీమండలఅధ్యక్షుడు తోగరు రమేష్ ఆధ్వర్యంలో గురువారం మహాత్మా గాంధీ 77 వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక గాంధీ పార్కులోని మహాత్ముని విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశం కోసం ప్రాణాలు అర్పించిన మహనీయుడు గాంధీ అని కొనియాడారు. సత్యం,ధర్మం, అహింసా మార్గాల్లో నడిచి భారతదేశానికి స్వాతంత్రం తీసుకు వచ్చిన గొప్పనాయకుడన్నారు. మహాత్ముని అడుగుజాడల్లో బి.ఆర్.ఎస్. పార్టీ నాయకులు, కార్యకర్తలు ముందుకు సాగాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా బి.ఆర్.ఎస్. పార్టీనాయకులు కందిబండ సత్యనారా యణ, తాడ్వాయి సొసైటీ చైర్మన్ తోగరు సీతారాములు, మండల ప్రధాన కార్యదర్శి వెంకటరెడ్డి, బి.ఆర్.ఎస్. టౌన్ అధ్యక్షులు ఉడుం కృష్ణ, ఎల్.పి.రామయ్య, శేఖర్ రెడ్డి, సత్యనారాయణ, దొంగరి శ్రీనివాసరావు, పాల్గొన్నారు.

# కులాంతర వివాహ ప్రోత్సాహక పథకానికి నిధులు మంజూరు చేయాలి : రాయిరాల సుమన్



మునగాల ప్రతినిధి నీలగిరి వార్త జనవరి 30

గత ఐదు సంవత్సరాలనుండి కులాంతర వివాహం చేసుకున్న వారికీ ఇచ్చే ప్రోత్సహకాలు పెండింగ్లోనే ఉన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది కులాంతర వివాహాలు చేసుకున్న లబ్ధిదారులు ప్రోత్సహకాల కోసం చూస్తున్నారు . కుటుంబాలని బంధులని ఎదిరించి వివాహాలు చేసుకున్న దంపతుల నిస్సహాయస్థితిని కొందరు దుర్మార్గులు ఆసరాగా చేసుకుని, వారి ప్రాణాలకి ముప్పు తెచ్చి లాభం పొందాలని ప్రయత్నిస్తున్న సంఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి . ఇటీవల సూర్యాపేట పట్టణంలో పిల్లలమర్రి కాలువ గట్టుపై జరిగిన పరువు హత్యలాంటి సంఘటనలు అత్యంత బాధాకర%శీ% . తక్షణమే కులాంతర వివాహం చేసుకున్న వారికి ప్రభుత్వం అందించే ప్రోత్సాహక నిధులను వెంటనే విడుదల చేయాలి, ప్రస్తుతం ఇస్తున్న కులాంతర వివాహల ప్రోత్సహకాన్ని 10 లక్షలకి పెంచి, కులాంతర వివాహం చేసుకున్న అన్ని వర్గాల వారికీ ఈ పథకాన్ని ప్రవేశపెట్టాలి డిమాండ్ చేస్తున్నాను.కార్యక్రమం లో నెమ్మది రామారావు గారు , అంగోతు పవన్ గారు పాల్గొన్నారు .

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

### లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నైపుణ్య శిక్షణ తరగతులు

### లయన్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ బొల్లికొండ శ్రీనివాసరావు

ఖమ్మం, నీలగిరి వార్త జనవరి 30:



మహిళలు అన్ని రంగాలలో నైపుణ్యత సాధించి ఉపాధి అవకాశాలు పొందాలని లయన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ బొల్లికొండ శ్రీనివాసరావు అన్నారు. గురువారం స్థానిక లయన్స్ క్లబ్ కార్యాలయంలో క్లబ్ ఆధ్వర్యంలో ఉచితంగా బ్యూటీషియన్ కోర్సులో ఉపాధి నైపుణ్య శిక్షణ తరగతులు నిర్వహించారు. లయన్ డాక్టర్ ఆచవరపు రాఘవరెడ్డి ఈ శిక్షణ తరగతులను ప్రారంభించారు ఈ కోర్టుకు అవసరమైన సామాగ్రిని డాక్టర్ ఆచవరపు హైమావతి అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాము ఇచ్చే శిక్షణా తరగతులు నిరుపేద మహిళలకు ఆసరాగా ఉంటుందన్నారు. మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉపాధి పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్ క్లబ్ కార్యదర్శి గెల్లా శ్రీరామ్, లయన్స్ క్లబ్ సభ్యులు దుర్గానాగేశ్వరావు, విశ్వేశ్వర్రావు, కృషమూర్తి, కృష్ణారెడ్డి,అవొపా కృష్ణమూర్తి. వెంకయ్య, డాక్టర్ బొల్లికొండ శ్రీదేవి, గోంగూర నాగలత, బ్యూటిషన్ వెన్నల, ట్రైనర్ అంజలీ, సూపర్వైజర్ వెంకటేశ్వర్లు, రాజు తదితరులు పాల్గొన్నారు.

# మహాత్ముని విగ్రహానికి ఘన నివాళులు

నీలగిరి వార్త హుజూర్ నగర్ రూరల్



ఆంగ్లేయుల వలస పాలన నుండి భారతదేశానికి స్వాతంత్రం సంపాదించి పెట్టిన నాయకులలో అగ్రగన్యుడు మహాత్మ గాంధీ వారు నమ్మిన సత్యము అహింస అనే సిద్ధాంత ములతో ఈ దేశానికి స్వాతంత్రం సంపాదించి పెట్టారు ఈ దేశ ప్రజలు మహాత్ముని జాతిపిత అని గౌరవిస్తారని వారి త్యాగాన్ని మాజీ జెడ్పిటిసి హుజూర్నగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ నాయకులు కొప్పుల సైదిరెడ్డి కొనియాడారు. అందుకే మహాత్ముడు వర్ధంతిని పురస్కరించుకొని హుజూర్నగర్ మండలం లింగగిరి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ కార్యనిర్వక అధ్యక్షులు కల్వకుంట్ల తారక రామారావు మాజీ మంత్రి జగదీష్ రెడ్డి ల పిలుపుమేరకు ఎన్నికలలో అధికారంలోకి రావడానికి కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీలు 420 హామీలు ఇచ్చి నేటికి 420 రోజుల అయినప్పటికీ మహిళలకు ఒక ఉచిత బస్సు మినహా ఏ ఒక్క హామీని సంపూర్ణంగా అమలు చేయకుండా ప్రజలను మోసం చేసినందుకు మహాత్ముని వర్ధంతి సందర్భంగా మహాత్ముని విగ్రహానికి పూలమాలవేసి ఘన ఘన నివాళులర్పించారు అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆయన ప్రభుత్వానికి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చే బుద్ధిని ప్రసాదించాలని గాంధీజీ విగ్రహానికి వినతి పత్రం సమర్పించడం జరిగిందని అన్నారు ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత మాటలతో ప్రజలను మభ్యపెడుతూ కాలయాపన చేయకుండా ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను 420 హామీలను వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి అబ్దుల్ నబీ మాజీ సర్పంచులు గుజ్జుల సుజాత అంజిరెడ్డి షేక్ అలీ కీత జయమ్మ ధనమూర్తి గల్లా సైదులు మాజీ పిఎసిఎస్ చైర్మన్ కామిశెట్టి వెంకటేశ్వర్లు బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు కాసర్ల నాగేశ్వరరావు మేడి రాము లక్ష్మణ్ దావీద్ సుందర్ సత్యనారాయణ ఇస్మాయిల్ గుంజ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

దేవరకొండ నీలగిరి వార్త



ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయం అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.గురువారం దేవరకొండ మండలం కొండబిమాన పల్లి గ్రామంలోని దొంతినేని సంపతమ్మ కళ్యాణ మండపంలో నాగవరం ప్రభాకర్ రావు జ్ఞాపకార్థం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఉచిత వైద్య శిబిరాన్ని పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి అని కోరారు.లయన్స్ క్లబ్ వారు చేస్తున్న సేవలు అభినందనీయం అని ఆయన అన్నారు.నాగవరం ప్రభాకర్ రావు సేవలు చిరస్మరణీయం అని ఆయన అన్నారు.పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం పోరాడిన వ్యక్తి ప్రభాకర్ రావు అని ఆయన అన్నారు.ప్రభాకర్ రావు కుటుంబానికి అండగా ఉంటా అని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాగవరం మహేష్, దేవరకొండ లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ వస్కుల సత్యనారాయణ సెక్రటరీ సముద్రాల ప్రభాకర్ జెడ్ సి వనం బిక్షమయ్య చీదెళ్ళ తిప్పర్తి రుక్మారెడ్డి వనం శ్రీను పిఎసిఎస్ చైర్మన్ పల్లా ప్రవీణ్ రెడ్డి,బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు టీవీఎన్ రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్,నాగవరం మహేష్ రావు,నీల రవికుమార్, జెల్ల రేణు గౌడ్, లయన్స్ క్లబ్ అధ్యక్షులు సత్యనారాయణ, లక్క మరపు మల్లయ్య,నీల బుచ్చయ్య,బొడ్డుపల్లి కృష్ణ,పొట్ట మధు, వెంకట్, బోడ్డుపల్లి అంతయ్య, తదితరులు ఉన్నారు.

# ఉద్యోగులు నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

### విద్యార్థినిలకు నాణ్యమైన వైద్యం అందించాలి

### గిరిజన బాలికల హాస్టల్ వార్డెన్ సస్పెండ్ చేస్తూ ఆదేశాలు జారి

### జిల్లా కలెక్టర్ తేజస్ నందాలాల్ పవార్



నీలగిరి వార్త, సూర్యాపేట:-

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని గిరి నగర్ గిరిజన బాలికల వసతి గృహంలో బుధవారం విద్యార్థినీలు అస్వస్థతకు గురికాగా అట్టి విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్లకుండా, విద్యార్థులకు నాణ్యమైన వైద్యం అందించకుండా నిర్లక్ష్యం వహించిన గిరిజన బాలికల వసతి గృహ వార్డెన్ ను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ గురువారం ఆదేశాలు జారీ చేశారు. బుధవారం సూర్యాపేట పట్టణంలోని గిరిజన బాలికల పాఠశాల వద్ద బుధవారం పాఠశాల వద్ద విరామ సమయంలో కొందరు విద్యార్థినిలు సమోసాలు కొనుగోలు చేసి తిని అస్వసతకు గురయ్యారు. కాగా వార్డెన్ విద్యార్థులను ప్రభుత్వ ఆసుపత్రికి తీసుక వెళ్లకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించారు. విద్యార్థులు అస్వస్థతకు గురైన విషయాన్ని ఉన్నతాధికారులకు తెలియకుండా ప్రైవేట్ వైద్యశాలకు తీసుకువెళ్లి సరైన వైద్య సేవలు అందించక పోవడంతో విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. విద్యార్థినిలకు సరైన వైద్యం అందకపోవడంతో వారి ఆరోగ్యం క్షీణించిందని దీనికి అంతటికి నిర్లక్ష్యం వహించి, బాధ్యురాలైన వసతి గృహ వార్డెన్ ను జిల్లా కలెక్టర్ సస్పెండ్ చేశారు. భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

# ప్రజాసమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడేది ఎర్రజెండానే



### సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి

చండూరు, నీలగిరి వార్త ప్రతినిధి,జనవరి30:

ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడేది ఎర్ర జెండానే అని సిపిఎం రాష్ట్రకమిటీసభ్యులుముదిరెడ్డి సుధాకర్ రెడ్డి అన్నారు.గురువారంచండూరు మండల పరిధిలోనినేర్మట గ్రామంలో నూతనంగా నిర్మించిన సిపిఎం పార్టీ దిమ్మె జెండా ఆవిష్కరణ సభలోఆయన మాట్లాడుతూ,దున్నేవాడికి భూమి కావాలనిపోరాడింది ఎర్ర జెండానే అన్నారు.కేంద్రంలో బిజెపి మతోన్మాదం పేరుతోప్రజలనురెచ్చగొడుతున్నారని,రాజ్యాంగాన్నిమోడీ ఖునిచేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు ఉచిత వైద్యం, సామాజిక న్యాయం, అందరికీ సమానత్వం కావాలని పోరాడుతున్నది ఎర్ర జెండా అని వారు కొనియాడారు.ఎన్నికల ముందుకాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో ఉచిత బస్సు మాత్రమే అమలైందని, ప్రజలకు ఇచ్చిన మిగతా హామీలు కూడా అమలు చేయాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.రాబోయే రోజులలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజా ఉద్యమాలు నిర్మించాలని, వాటి పరిష్కారం కోసం ప్రజలు సన్నదం కావాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు.కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులుకర్నాటి మల్లేశం,సిపిఎం మర్రిగూడ మండల కార్యదర్శిఏర్పుల యాదయ్య,సిపిఎం మునుగోడు మండల కార్యదర్శిసాగర్ల మల్లేష్,సిపిఎం చండూరు మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ, సిపిఎం నాయకులు అచ్చిన శ్రీనివాస్, కర్నాటి సుధాకర్ పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్రంలో పాలకులు మారుతున్నారు కానీ ప్రజల బ్రతుకులు మారడం లేదని ఆయన అన్నారు.మోడీ ప్రభుత్వంఒకే దేశం ఒకే ఎన్నిక కాదు అని ఒకే విద్య, ఒకే వైద్యంఅమలు చేయాలని, విద్య, వైద్యం వ్యాపారంగా మారాయని ఆయన అన్నారు. బూర్జువా పార్టీలు పెట్టుబడిదారుల కోసం పనిచేస్తాయని, పేదలు , సామాన్యులు, రైతులు, కార్మికుల కోసం పోరాడేది ఒక ఎర్ర జెండా మాత్రమే అని ఆయన అన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం మాట్లాడుతూ,ఈ గ్రామంలోని చుట్టుపక్కల ప్రాంతాల లింకు రోడ్లకు నిధులు మంజూరు చేసి రోడ్లను బాగు చేయాలని ఆయన అన్నారు. ఈ గ్రామంలో ఉన్న సమస్యలు ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం, అంగన్వాడి కేంద్రం, బస్సు సౌకర్యం లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు. రాష్ట్రంలో విద్య,వైద్యం,కార్పోరేట్ స్కూల్,కార్పొరేట్ హాస్పి టల్స్ వ్యాపారంగా మారాయని ఆయన అన్నారు. రాబోయే రోజులలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజా ఉద్యమాలు నిర్మించాలని, వాటి పరిష్కారం కోసం ప్రజలు సన్నదం కావాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. అనంతరంనేర్మ ట గ్రామంలో 12 కుటుంబాలు సిపిఎం మాతృ సంస్థలో చేరారు. వారికి స్వాగతం పలికి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ ప్రజాసంఘాల సభ్యత్వం కూడా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కర్నాటి మల్లేశం,సిపిఎం మర్రిగూడ మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య,సిపిఎం మునుగోడు మండల కార్యదర్శి సాగర్ల మల్లేష్,సిపిఎం చండూరు మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ, సిపిఎంనాయకులుఅచ్చిన శ్రీనివాస్, కర్నాటి సుధాకర్, కర్నాటి వెంకటేశం, చిట్టిమల్ల లింగయ్య, కక్కునూరి నగేష్,కొత్తపల్లి నరసింహ ఖమ్మం రాములు, పెద్దగాని నరసింహ, టేకుల మెట్ల కృష్ణ, పడస బోయిన యాదగిరి , బుచ్చిరెడ్డి, అంతి రెడ్డి, ఈరటి వెంకట య్యా, బల్లెం స్వామి, నరసింహ, లక్ష్మమ్మ, యాదయ్య,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మా గాంధీ వర్ధంతి



నీలగిరి వార్త హుజూర్ నగర్ రూరల్

హుజూర్ నగర్ పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో స్థానిక గాంధీ పార్కులో పాలకవర్గం మరియు కార్యవర్గం గాంధీ 74 వ వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించడం జరిగినది రైస్ మిలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పొలిశెట్టి లక్ష్మి నర్సింహా రావు మాట్లాడుతూ గాంధీ ఆశయాలను అందరం అనుసరించాలని స్వాతంత్రం కోసం పోరాడిన యోధుడు గాంధీ మహాత్ముడు అని చెప్తూ వారి మార్గంలో అందరూ పయనించాలని కోరారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఓరుగంటి నర్సింహా రావు, వైస్ ప్రెసిడెంట్ మాజీ కౌన్సిలర్ ఓరుగంటి నాగేశ్వర్ రావు , వర్తక సంఘము అధ్యక్షులు నీరుమళ్ళ నర్సింహ రావు, మాశెట్టి అనంతరాములు, ఉప్పాల రమేష్ , ఆంజనేయు స్వామి దేవస్థానం అధ్యక్షులు పొలిశెట్టి వెంకటేశ్వర్లు, గెల్లి విద్యాసాగర్ , కుక్కడుపు కోటేశ్వరరావు, బచ్చు రామారావు, అశోక్, నారాయణ రావు, జూలకంటి ఊపేందర్,ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్షురాలు వంకాయల పద్మావతి, ఆరేటి వెంకటలక్ష్మి , వాసవి క్లబ్ అధ్యక్షులు కరాలపాటి పాపారావు , కార్యదర్శి వీరవెల్లి వెంకటేశ్వర్లు, కోశాధికారి ఉప్పల వెంకటేశ్వర్లు వాసవి వనిత లెజెండ్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు పొలిశెట్టి ఝాన్సీరాణి , ప్రవళిక కోశాధికారి కొండా లీల ఆర్యవైశ్య మహిళలు అత్యధిక సంఖ్యలో పాల్గొనడం జరిగినది.

# మహాత్మా గాంధీకి ఘన నివాళి



మునగాల ప్రతినిధి నీలగిరివార్త: జనవరి 30

మునగాల:మండలకేంద్రములో కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు కొప్పుల జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం మహాత్మా గాంధీ 77 వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక గాంధీ పార్కులోని మహాత్ముని విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలు అర్పించిన మహనీయుడు గాంధీ అని కొనియాడారు. సత్యం, ధర్మం, అహింసా మార్గాల్లో నడిచి భారతదేశానికి స్వాతంత్రం తీసుకు వచ్చిన గొప్ప నాయకుడన్నారు. మహాత్ముని అడుగుజాడల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ముందుకు సాగాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు బచ్చు అశోక్. వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ కాసర్ల కోటయ్య. గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు కొమ్ము ఈధారావు,కాలే సామిల్.కేతిరెడ్డి సత్యనారాయణరెడ్డి, కాసర్ల శ్రీనివాస్. చింతకాయల నాగరాజు, ఆర్ఎంపి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# ఏకో టూరిజం ప్రారంభానికి సన్నాహాలు

### ప్రకృతిని కాపాడుకోవాలి

### అడవులను సంరక్షించుకోవాలి

### తల్లాడ ఎఫ్ఆర్ ఓ జి ఉమా..



తల్లాడ, నీలగిరి వార్త జనవరి 30:

పచ్చని అడవి, ఆహ్లాదకరమైన వాతావరణంలో కనువిందు చేస్తున్న పులి గుండాల ప్రాజెక్టును ఏకో టూరిజం ప్రాంతంగా ఫిబ్రవరి నుండి ప్రారంభించేందుకు చర్యలు చేపడుతున్నట్లు తల్లాడ ఎఫ్ఆర్ఓ జీ. ఉమా తెలిపారు. పచ్చని అడవి ఆహ్లాదకరమైన వాతావరణంలో కనువిందు చేస్తున్న పులిగుండాల ప్రాజెక్టు ను, జిల్లా కలెక్టర్ ముజంమిల్ ఖాన్ సందర్శించారు, ఈ సందర్భంగా ఎఫ్ఆర్ఓ ఉమా మాట్లాడుతూ ప్రాజెక్టుకు సందర్శకులు వచ్చేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు, ప్రాణవాయువు నిచ్చే ప్రకృతిని మనం కాపాడుకోవాలని, సందర్శకులను ఆకట్టుకునేందుకు పాల పిట్ట ఓరల్ టవర్ ఏర్పాటు చేశామని, బోటింగ్, వసతి కాటేజీలు తాగునీరు వస్తువులను కల్పిస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరూ కుటుంబం పిల్లలతో సందర్శించి ఆనందంగా గడిపేలా కార్యక్రమం రూపొందిస్తున్నామన్నారు, చెరువులో సంచరించే పక్షులు పులిగుండాల చరిత్ర చెప్పే విధంగా వినూత్న కార్యక్రమాలు నిర్వాహనకు గైడ్లను అందుబాటులో ఉంచుతామన్నారు. పిల్లలకు సైక్లింగ్ ఓపెన్ చేస్తామని ఆమె తెలిపారు.



## వరంగల్ పోలీస్ కమిషనరేట్‌కు కుస్తీలో తొలి బంగారం పతకం



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.
కరీంనగర్ జిల్లా కేంద్రం జరువుతున్న రాష్ట్రస్థాయి పోలీస్ క్రీడల్లో కానిస్టేబుల్ నవీన్ రెజ్లింగ్ క్రీడలో 97 కిలోల ఫ్రీ స్టైల్ విభాగంలో హైదరాబాద్ కమిషనరేట్ కు చెందిన క్రీడాకారుడు పై విజయం సాధించి నవీన్ వరంగల్ పోలీస్ కమిషనర్ కు తొలి బంగారు పతకాన్ని సాధించి పెట్టాడు. ఈ సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూతో పాటు జట్టు మేనేజర్ నాగయ్య నవీన్ కు అభినందనలు తెలియజేశారు.

## నిర్దేశిత సమయంలోగా టిజి ఐపాస్ దరఖాస్తులను పరిష్కరించాలి

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ

టీ-ఫ్రైడ్ ద్వారా 10 యూనిట్ల ఏర్పాటుకు 33 లక్షల 39 వేల పెట్టుబడి సబ్సిడీ

జిల్లా పరిశ్రమల ప్రమోషన్ కమిటీ జిల్లా స్థాయి సమావేశాన్ని నిర్వహించిన అదనపు కలెక్టర్



ఖమ్మం నీలగిరి వార్త బ్యూరో, జనవరి -30:
జిల్లాలో పరిశ్రమలు స్థాపించి యువతకు ఉపాధి కల్పించేందుకు టిజి-ఐపాస్ క్రింద వచ్చిన దరఖాస్తులపై నిర్దేశిత సమయంలో నిర్ణయం తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక కమిటీ సమావేశం నిర్వహించి పరిశ్రమల స్థాపన, టిజి ఐపాస్, టి - ఫ్రైడ్ పై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో పరిశ్రమల అనుమతుల దరఖాస్తులను నిర్దేశిత సమయంలోగా పరిష్కరించాలని అన్నారు. జిల్లాలో టీజి ఐపాస్ విధానం అమలవుతున్న తీరును అదనపు కలెక్టర్ ఆరా తీశారు. జిల్లాలో నూతన పరిశ్రమల స్థాపనకు సంబంధించి వచ్చిన 22 ప్రతిపాదనలలో 15 ప్రతిపాదనలకు వివిధ శాఖల వారు జారీ చేసిన అనుమతులను, తిరస్కరించిన 3 ప్రతిపాదనలను అదనపు కలెక్టర్ సమీక్షించారు. పెండింగ్ లో ఉన్న 4 ప్రతిపాదనలు సైతం తక్షణమే సమీక్షించి నిర్ణయం తీసుకోవాలని సంబంధిత అధికారులను అదనపు కలెక్టర్ ఆదేశించారు.
జిల్లాలో టీ - ఫ్రైడ్ పథకం క్రింద నూతనంగా ఏర్పాటు చేసిన 10 ఎస్సీ, ఎస్టీ యూనిట్లకు 33 లక్షల 39 వేల 282 రూపాయల పెట్టుబడి సబ్సిడీని మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో జి.ఎం. పరిశ్రమల శాఖ టి. సీతారాం, లీడ్ బ్యాంకు మేనేజర్ శ్రీనివాస రెడ్డి, జిల్లా హార్టికల్చర్ అధికారి మధుసూదన్, నాబార్డ్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్, రైస్ మిల్లుల అసోసియేషన్ అధ్యక్షులు బొమ్మ రాజేశ్వర రావు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఎదురుగట్ల గ్రామ కమిటీల ఎన్నిక



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి
గ్రామ శాఖ అధ్యక్షులుగా బత్తుల నాగరాజు
జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కృష్ణయ్య ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు మేకల పర్శరాములు సూచనకై వేములవాడ రూరల్ మండలం ఎదురుగట్ల గ్రామంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం గ్రామ కమిటీ సభ్యులకు మండల అధ్యక్షులు దానే తిరుపతి ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు దానే తిరుపతి జనరల్ సెక్రటరీ సోయినేని రాజు చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేశారు గ్రామకమిటీ అధ్యక్షులు బత్తుల నాగరాజు ప్రధాన కార్యదర్శి ఈరపెల్లి రమేష్ ఉపాధ్యక్షులు గా సంపేట గంగరాజు కోశాధికారి గా పిట్టల జీవన్ కార్యదర్శి గా పొన్నం నాగేందర్ సలహా దారులుగా ఎగుర్ల పర్శరాములు సోషల్ మీడియా అధికారి పొన్నం రాజు కార్యవర్గ సభ్యులుగా రాచర్ల రవి పొన్నం బాలయ్య ఎగుర్ల రాజగంగయ్య లు ఎన్నికయ్యారు మహిళా కమిటీ అధ్యక్షురాలుగా వంగ శైలజ ప్రధాన కారదర్శిగా గుడికాడి మంజుల ఉపాధ్యక్షురాలు నేరెళ్ల లహరి కార్యదర్శిగా పొన్నం మాధవి కోశాధికారి గా ఎగుర్ల సమతా సోషల్ మీడియా అధికారి గా పిట్టల కీర్తన కార్యవర్గ సభ్యులు గా పొన్నం దేవకీ పొన్నం వసంత లు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమం లో జాతీయ బీసీ సంక్షేమ సంఘం మండల మహిళా జనరల్ సెక్రటరీ పొన్నం మేఘన గ్రామ వి ఓ పొన్నం నందిని గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అగ్రహారంలో ఆలయంలో ఇబ్బంది కలిగించిన మతిస్థిమితం లేనటువంటి వ్యక్తి



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి
రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మండలం అగ్రహారం హనుమాన్ దేవాలయం నందు గురువారం ఉదయం గుడి ఏరియాలో మతిస్థిమితం లేనటువంటి కరీంనగర్ కు చెందిన ఖాజా మొయినుద్దీన్ అనే వ్యక్తి హనుమాన్ ఆలయం వద్ద అతని చర్యలతో ప్రజలకు ఇబ్బందికి గురిచేయడం వలన తన కుటుంబ కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి వేములవాడ మెజిస్ట్రేట్ ముందు హాజరు పరిచగా మేజిస్ట్రేట్ ఉత్తర్వుల మేరకు అతనికి మానసిక స్థితి సరిగా లేనందునా చికిత్స కొరకై హైదరాబాదులోని ఎర్రగడ్డ మెంటల్ హాస్పిటల్ కు పంపించడం జరిగింది అని వేములవాడ టౌన్ ఇన్స్పెక్టర్ బి.వీరప్రసాద్ తెలిపారు.

## ప్రగతిశీల మాల విద్యార్థి సమాఖ్య తెలంగాణ ఆవిర్భావ సభను విజయవంతం చేయండి

గౌరవ అధ్యక్షులు మర్రి ప్రకాష్ , అధ్యక్షులు దాసరి వీరబాబు





ఖమ్మం నీలగిరి వార్త బ్యూరో జనవరి 30 :
గురువారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రగతిశీల మాల సమాఖ్య విద్యార్థి తెలంగాణ అధ్యక్షులు దాసరి వీరబాబు మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాలలో మాల జాతి అభ్యున్నతి కోసం , అస్తిత్వ , ఆత్మ గౌరవం కోసం చేసి ప్రయత్నంలో భాగంగా ప్రగతిశీల మాల విద్యార్థి సమాఖ్య ఆవిర్భావ మహోత్సవ కార్యక్రమాన్ని శుక్రవారం ఖమ్మం నగరంలోనే బైపాస్ రోడ్డు రామకృష్ణ ఫంక్షన్ హాల్లో నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు . ఎన్నో రాజకీయ పార్టీలకు , కుల సంఘాలకు , విద్యార్థి విభాగాల యువజన విభాగాలు ఉన్నాయి , కానీ మాల జాతి ఔన్నత్యాన్ని గుర్తించడానికి , గౌరవించడానికి ఈ మన విద్యార్థి సంఘం ఏర్పాటు చేస్తున్నామని అన్నారు . కావున స్కూల్ , ఇంటర్ , డిగ్రీ , పీజీ , మెడికల్ , ఇంజనీరింగ్ , యూనివర్సిటీస్ తదితర విద్యార్థి స్థాయిలో ఉన్న వారందరూ మరియు జాతి సోదరులు , పెద్దలు , రాజకీయ నాయకులు , మేధావులు , సభ్యులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు . మాల మహానాడు జాతీయ అధ్యక్షులు జి. చెన్నయ్య , వర్ధన్నపేట శాసనసభ్యులు కె.ఆర్.నాగరాజు , మాజీ ఎమ్మెల్సీ జూపూడి ప్రభాకర్రావు , ఐఏఎస్ అధికారి పివిఎస్ ఎన్ మూర్తి , ఐఆర్ఎస్ అధికారి ఉప్పులేటి దేవీప్రసాద్ , విద్యుత్ శాఖ ఛీఫ్ ఇంజనీర్ పిల్లి బాలరాజు , బహుజన ప్రజా గాయకులు రెంజర్ల రాజేష్ , సమత సైనిక్ దళ్ ప్రధాన కార్యదర్శి డిగాంబర్ కాంబ్లీ , మహాసేన అధ్యక్షులు మహాసేన రాజేష్ , ఏఎంఎస్ఏ మందాల భాస్కర్ , మాల మహానాడు ప్రధాన కార్యదర్శి మంచాల వెంకటస్వామి పాల్గొంటారని తెలిపారు . ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు మర్రి ప్రకాష్ , అధ్యక్షులు దాసరి వీరబాబు , ఉపాధ్యక్షులు గండమాల ప్రభాకర్ , జాయింట్ డైరెక్టర్ పాలకుర్తి భాస్కర్ రావు , జాయింట్ సెక్రెటరీ పనితి రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు .

## ఈ అసమర్ధ కాంగ్రెస్ ప్రభుత్వానికి కళ్ళు తెరిపించు



ఖమ్మం నీలగిరి వార్త బ్యూరో జనవరి 30
టిఆర్ఎస్ రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు ఈరోజుకి తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రోజులు పూర్తవుతుంది కాంగ్రెస్ ఎన్నికల సందర్భంగా అధికారంలోకి వచ్చి 100 రోజుల్లోనే 6 గ్యారంటీలను అమలు చేస్తామని చెప్పి ఇప్పటికీ వరకు హామీలు అమలు చేయలేదు. అందుకు నిరసనగా ఈరోజు జనవరి 30న అన్ని మండల కేంద్రాల్లో గాంధీ విగ్రహానికి వినతి పత్రాలు ఇచ్చి నిరసన తెలియజేయమని గౌరవ మాజీ మంత్రివర్యులు వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారి ఆదేశాల మేరకు ఈరోజు ఖమ్మం నియోజకవర్గం బి.ఆర్.ఎస్ నగరపార్టీ ఆధ్వర్యంలో గాంధీ చౌక్ లో ఉన్న మహాత్మా గాంధీ గారి విగ్రహానికి నివాళులర్పించి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం నగర బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజు ,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్,జె,సి కృష్ణ, మీడియాతో మాట్లాడుతూ...గాంధీ గారి అడుగుజాడల్లో స్వరాష్ట్రాన్ని సాధించి వారి ఆశయాలు స్ఫూర్తిగా, టిఆర్ఎస్ పదేళ్ల పాలనలో తెలంగాణను ప్రగతి పథంలో నడిపించాం. సబ్బండ వర్గాల సంక్షేమ లక్ష్యంగా ఎన్నో విప్లవాత్మక పథకాలకు శ్రీకారం చుట్టాం. తెలంగాణ రాష్ట్ర ముఖచిత్రాన్ని తెలంగాణ ప్రజల బతుకు చిత్రాన్ని సమూలంగా సమున్నతంగా మార్చి దేశంలోనే ఒక ఆదర్శ రాష్ట్రంగా అగ్రగామి రాష్ట్రంగా తీర్చిదిద్దాము. నేడు అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సరిగ్గా ఈ జనవరి 30న 420 రోజులు పూర్తి చేసుకుంటుంది .ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ కర్నాటి కృష్ణ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ %ాఖ% మక్బుల్, స్థానిక కార్పొరేటర్ పసుమర్తి రామ్మోహన్, బొమ్మెర రామ్మూర్తి, కార్పొరేటర్ బుర్రి వెంకట్, కూరాకుల వలరాజు, భోజట్ల రామ్మోహన్, డోన్ వాన్ రవి, మాజీ కౌన్సిలర్లు కొప్పెర నరసింహారావు, దడాల రఘు, మూడో పట్టణ యూత్ కన్వీనర్ మాటేటి కిరణ్, నగర ప్రచార కార్యదర్శి షకీన, రెండో పట్టణ మైనార్టీ అధ్యక్షుడు అబ్బాస్,రెండో పట్టణ యూత్ కన్వీనర్ బలుసు మురళీకృష్ణ, ఉద్యమకారుడు బురాన్, షేక్ ఉస్మాన్, తోడేటి లింగరాజు, మేరీ, పిల్లుట్ల కృష్ణ, బాసెట్టి ఫణి కృష్ణ, దండుగుల రాంబాబు,నారమళ్ళ వెంకన్న, నన్నే,నారపోగు వెంకటేష్, పోలెపొంగు వెంకట్, పిట్టల తిరుమల్, నాగరాజు, కూచిపూడి కిషోర్, నామవరపు సతీష్, దేవరకొండ నాగేశ్వరావు,ఊర్మిళ రంగరాజు, మాదవి,ఆలకుంట్ల రవి ,ఎల్లయ్య ,బాలకృష్ణ మరియు తదితరులు పాల్గొన్నారు.

## పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా చర్యలు: జిల్లా కలెక్టర్



ఖమ్మం నీలగిరి వార్తా బ్యూరో జనవరి 30
జిల్లాలోని పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి ప్రణాళికా బద్ధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం కలెక్టర్, కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాలోని పర్యాటక ప్రదేశాల అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలపై సంబంధిత అధికారులతో, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, ఖమ్మం నగర పాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి సమీక్షించారు. నేలకొండపల్లి బౌద్ధ స్థూపం, పాలేరు లేక్, ఖమ్మం ఖిల్లా, పులిగుండాల ప్రాజెక్ట్, వెలుగుమట్ల అర్బన్ పార్క్ వంటి పలు పర్యాటక ప్రాంతాల అభివృద్ధి ప్రణాళికల గురించి, ఎకో టూరిజంపై సమీక్షలో సుదీర్ఘంగా చర్చించారు. జిల్లాలోని పలు పర్యాటక ప్రాంతాల వద్ద తలపెట్టిన అభివృద్ధి పనులు, ప్రస్తుత స్థితి గతులను వివరిస్తూ జిల్లా అటవీ అధికారి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, పర్యాటకంగా జిల్లా అభివృద్ధికి, ప్రత్యేకంగా ఖమ్మం జిల్లాలో ఎకో టూరిజం అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని అన్నారు. వెలుగుమట్ల అర్బన్ పార్క్ వద్ద 40 ఫీట్ల రోడ్డు అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని అన్నారు. పార్కింగ్ ఏరియా ఉండాలని, లోపల ఎటువంటి ప్లాస్టిక్ అనుమతించడానికి వీలులేదని అన్నారు. వెలుగుమట్ల అర్బన్ పార్క్ ను ప్లాస్టిక్ ఫ్రీ చేయాలని, లోపల క్యాంటీన్ లో కూడా ప్లాస్టిక్ ఉండవద్దని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, డిఆర్డీవో సన్యాసయ్య, ఖమ్మం ఆర్డీఓ నరసింహారావు, టూరిజం జిల్లా అధికారి సుమన్ చక్రవర్తి, ఇరిగేషన్, దేవాదాయ, అటవీ, రెవిన్యూ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ విగ్రహానికి 77వ వర్ధంతి సందర్భంగా నివాళులు



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి
వేములవాడ పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మున్సిపల్ ఆఫీస్ వద్ద మహాత్మా గాంధీ విగ్రహానికి 77వ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించడం జరిగినది పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు సిద్ధంశెట్టి వేణు మాట్లాడుతూ అహింస వాదంతో ఉప్పు సత్యాగ్రహం తో పోరాటం చేసి భారతదేశానికి స్వాతంత్రం తీసుకొచ్చారు. వారి అడుగుజాడల్లో పట్టణ ఆర్యవైశ్యులు కూడా భారతదేశానికి గాని వేములవాడ పట్టణానికి గాని సేవ చేస్తూ అభివృద్ధి కార్యక్రమాల్లో ముందు ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం భవన నిర్మాణ కమిటీ చైర్మన్ కట్కూరి శ్రీనివాస్ పట్టణ ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి నరాల శ్రీనివాస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కొత్త అనిల్ మద్ది సత్యనారాయణ కోశాధికారి గుండా అశోక్ ఉపాధ్యక్షులు డాక్టర్ వెంకన్న జాయింట్ సెక్రెటరీ కొమ్మ నటరాజ్ చేపూరి నాగరాజు పాత శ్రీధర్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పైడి కృష్ణ అధ్యక్షులు కటకం జనార్ధన్ చేపూరి రవీందర్ పాత రమేష్ సెస్ మాజీ చైర్మన్ అల్లాడి రమేష్ వైశ్య నాయకులు చీకోటి శ్రీహరి కటకం కిషన్ చీకోటి శ్రీనివాస్ పైడి శ్రీనివాస్ నల్ల ఉపేందర్ పాల్గొన్నారు.

## ఆలయాలకు రక్షణ కల్పించాలి ..విహెచ్ పి



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి
వేములవాడ అర్బన్ మండలం అగ్రహారం శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో గుర్తుతెలియని ముస్లిం వ్యక్తి గుడి ముందు నమాజ్ చేసి పాదరక్షలతో ఆలయాన్ని అపవిత్రం చేసి అక్కడ ఉన్న అర్చకులపై మరియు సిబ్బందిపై హత్యాయత్నం చేసిన సదరు ముస్లిం వ్యక్తిపై హత్యాయత్నం కేసు కింద కేసు నమోదు చేయగలరని మరియు గత కొద్ది రోజులుగా రాజన్న సిరిసిల్ల జిల్లాలో మరీ ముఖ్యంగా వేములవాడ పరిసర గ్రామాలలో హిందూ ఆలయాలలో హుండీ దొంగతనాలు అన్యమత ప్రచారాలు తరచుగా జరుగుతూనే ఉన్నాయి వెంటనే ఆలయాలకు రక్షణ కల్పించాలని ఆలయంలో పనిచేసే అర్చకులకు మరియు సిబ్బందికి రక్షణ కల్పించాలని మరియు హిందువుల మనోభావాలను కాపాడాలని పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో గడప కిషోర్ రావు నాగుల రాములు గౌరిశెట్టి శ్రీనివాస్ కొక్కు గోపాలకృష్ణ సంతోష్ వికాస్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలలో భాగంగా, రీజనల్ ముగింపు కార్యక్రమం



ఖమ్మం నీలగిరి వార్తా బ్యూరో జనవరి 30
ఖమ్మం నూతన బస్టాండ్ లో గల కాన్ఫరెన్స్ హాల్ లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఖమ్మం ,శ్రీ. వెంకట రమణ గారు మరియు ట్రాఫిక్ ఏ.సి.పి. శ్రీనివాసులు గారు పాల్గొన్నారు.
రీజియన్ స్థాయిలో ముగ్గురు ప్రమాద రహిత డ్రైవర్లను ఘనంగా సన్మానించడం జరిగినది. ప్రదమ స్థానంలో ఖమ్మం డిపో నుండి . రాములు, (ప్రమాధ రహిత సర్వీస్ %-% 28సం" 04 నెలలు )
ద్వితీయ స్థానంలో ఖమ్మం డిపో నుండి .ఆంథోనీ (ప్రమాధ రహిత సర్వీస్ %-% 28 సం" 04 నెలలు )
తృతీయ స్థానంలో మణుగూరు డిపో నుండి %ఎ%. వెంకటేశ్వర్లు (ప్రమాధ రహిత సర్వీస్ %-% 27 సం" 05 నెలలు ) లను మరియు ఏసీ పిగారి చేతుల మీదుగా ఘన సన్మానం చేయటం జరిగినది. డిపో స్థాయిలో ప్రతి డిపో నుండి ముగ్గురు చొప్పున, ప్రమాదరహిత డ్రైవర్లను మొత్తం 21 మంది డ్రైవర్లను డిటిఓ మరియు ఏసిపిచేతుల మీదుగా సన్మానం చేయటం జరిగినది. గారు మాట్లాడుతూ ప్రమాదాలలో అతి తక్కువ శాతం తెలంగాణ రాష్ట్రంలో ఆర్టీసీలో మాత్రమే ఉన్నాయని అన్నారు. ఏ సీజన్ లో అయినా కష్టపడి డ్రైవర్లు బస్సులు ఆపరేట్ చేస్తున్నారని, అన్నారు. ఏసిపి శ్రీనివాసులు గారు మాట్లాడుతూ బస్సులు నడిపేటప్పుడు చాలా ఏకాగ్రతతో నడపాలని అన్నారు. గుర్తింపు పొందే స్థాయిలో ప్రమాద రహిత సర్వీస్ ను కలిగి ఉన్నందుకు పేరుపేరునా అభినందించారు. మరియు అనే నినాదాన్ని, అందరూ పాటించి, సురక్షిత ప్రయాణ సౌకర్యాన్ని ప్రయాణీకులకు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో, ఖమ్మం రీజనల్ మేనేజర్ శ్రీ. సరిరామ్, డిప్యూటీ రీజనల్ మేనేజర్ (ఆపరేషన్స్) జి ఎన్ పవిత్ర, డిపో మేనేజర్లు, అకౌంట్స్ ఆఫీసర్, పర్సనల్ ఆఫీసర్ మరియు అధికంసంఖ్యలో ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

## సి డి సి చైర్మన్ ఘనంగా సన్మానం చేసిన లక్ష్మణరావు టాగూర్



నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-
కామారెడ్డి జిల్లా నూతన సి డి సి చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసినటువంటి మహమ్మద్ ఇర్షాదుద్దీన్ ను కలిసి సన్మానించిన నాగిరెడ్డి పేట మండల ఉపాధ్యక్షులు లక్ష్మణ్ ఠాగూర్ . వీరితో పాటు నాగిరెడ్డిపేట మండల మైనార్టీ సెల్ ప్రెసిడెంట్ ఇమామ్, ఏఎంసి డైరెక్టర్ నాగేశ్వర్, యూత్ లీడర్ రాజు నాయక్, తదితరులు పాల్గొనడం జరిగింది .ఈ కార్యక్రమంలో తన సొంత మనిషికి సీడీసీ చైర్మన్గా బాధ్యతలు అప్పగించినందుకు గాను ఎమ్మెల్యే గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపడం జరిగింది ఈ సందర్భంగా శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది.

## గాంధీ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలి: బిజెపి పట్టణ అధ్యక్షుడు రాపల్లి శ్రీధర్



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి
వేములవాడ పట్టణం బిజెపి పార్టీ ఆధ్వర్యంలో గాంధీజీ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని బిజెపి పట్టణ అధ్యక్షుడు డాక్టర్ రాపల్లి శ్రీధర్ అన్నారు గురువారం గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో బిజెపి నాయకులతో కలిసి గాంధీనగర్ లోని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మా గాంధీ సేవలు మరువలేనివని అహింసా మార్గంలో స్వాతంత్రోద్యమాన్ని కొనసాగించిన మహనీయుడు అని కొనియాడారుఈ కార్యక్రమం లో బిజెపి సీనియర్ నాయకులు డాక్టర్ రవీందర్ అడ్వకెట్ రేగుల రాజ్ కుమార్ బిల్లా కృష్ణ మైలారం శ్రీను రేణికింది అశోక్ బుర్ర మనీష్ రాహుల్ అన్నం నర్సయ్య మామిండ్ల లక్ష్మిన్ గొట్టం వెంకటేష్ బూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## త్యాగానికి ప్రతిరూపం వాసవి మాత: రాజు మడి పడిగే



నీలగిరి వార్త ఎల్లారెడ్డి: -
వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవన్నీ పురస్కరించుకొని ప్రముఖ సేవా తత్పరులు రాజు మాడిపడిగే అమ్మవారి త్యాగ గుణాన్ని అమ్మవారి చూపిన బాటలో వైశ్యులందరం నడవాలని.ఎవరు ఈ దేవున్ని పూజించిన కుల దైవాన్ని మరువద్దని తెలియజేయడం జరిగింది.